



www.aksharamtelugudaily.com

# సుప్రభ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 2 మార్చి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 346 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## ఎంపీ, ఎమ్మెల్యేల శరీరాల్లో చిప్ పెట్టాలా..!

- నేతలను డిజిటల్ మానిటరింగ్ చేయాలన్న పిల్ పై సుప్రీం సీరియస్
- కోర్టు సమయం వృథా చేయవద్దని మందలింపు
- పిటిషన్ ను కొట్టివేసిన కోర్టు

2లో..








# తెలంగాణాలో అమల్లోకి గృహజ్యోతి..

## 'జీరో' బిల్లు జారీ షురూ



**హైదరాబాద్, మార్చి 1 (అక్షరం న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన ఆరు గ్యారంటీల్లో ఒకటైన గృహజ్యోతి పథకం (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్) శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఈ పథకం కింద వినియోగదారులకు జీరో బిల్లుల జారీ చేసే ప్రక్రియ ప్రారంభమైంది. మీటర్ రీడర్లు ఇంటింటికీ వెళ్లి రీడింగ్‌ను తీసి 200 యూనిట్లలోపు బిల్లు వచ్చిన వినియోగదారులకు జీరో బిల్లులు అందజేస్తున్నారు.

ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకుని తెల్లరేషన్ కార్డుతో, ఆధార్ కార్డు అనుసంధానం చేసుకున్న వారికి జీరో బిల్లులను అందిస్తున్నట్లు డిస్కంలు తెలిపాయి. మార్చి 1 నుంచి జీరో బిల్లులు అందజేస్తున్నట్లు మీటర్ రీడర్లు తెలిపారు. జీరో బిల్లులు రాని వారు తిరిగి జీహెచ్ఎంఎం సర్కిల్ కార్యాలయాల్లో, మండల కార్యాలయాల్లో, ప్రజావాణి పోర్టల్?లో దరఖాస్తు చేసుకోవాలని డిస్కంలు సూచించాయి.కాగా, ప్రతి నెల 20వ తేదీ లోపు డిస్కంలకు గృహజ్యోతి రాయితీలను ప్రభుత్వం చెల్లించనుంది. కాంగ్రెస్ ప్రజాపాలనలో ఉచిత విద్యుత్ కోసం మొత్తంగా 81.54 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు.తెలంగాణ రాష్ట్రంలో గృహజ్యోతి పథకానికి రూ.2418 కోట్లు కేటాయిస్తూ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్?ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్?ప్రభుత్వం అందజేయనున్నట్లు ప్రకటించింది. గృహజ్యోతి పథకానికి కేటాయించిన నిధులను అమలు చేసేందుకు సత్వర చర్యలు చేపడుతున్నామని భట్టి విక్రమార్క గతంలో తెలిపారు.ఈ నేపథ్యంలోనే ఫిబ్రవరి 27న సీఎం రేవంత్ రెడ అధ్యక్షతన సచివాలయంలో గృహజ్యోతి పథకానికి శ్రీకారం చుట్టారు. మార్చి 1వ తేదీనుంచి అమల్లోకి రానున్నట్లు ప్రకటించారు. అందులో భాగంగానే వినియోగదారులకు ఇవాళ జీరో బిల్లులను అందజేశారు. ఈ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్కార్ సూచించింది.

మిగతా 2లో..

## తెలంగాణ పర్యటనకు ప్రధాని మోడీ సీఎం రేవంత్ రెడ్డికి

# పీఎంవో ఆహ్వానం



ప్రధాని నరేంద్ర మోడీ మార్చి మొదటి వారంలో తెలంగాణ రాష్ట్రంలో పర్యటించనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రధాని మోడీ పర్యటనకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం పంపింది ప్రధానమంత్రి కార్యాలయం. మార్చి 4, 5 తేదీల్లో ఆదిలాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో పర్యటించనున్న ప్రధాని మోడీ.. పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నారు.ఈ కార్యక్రమాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనాల్సింది పీఎంవో సీఎంను కోరింది. దీంతో రేవంత్ హాజరు విషయం ఆసక్తిగా మారింది. కాగా, గతంలో ప్రధాని మోడీ రాష్ట్రానికి వచ్చినప్పుడల్లా.. ప్రధాని కార్యక్రమాలకు అప్పటి సీఎం కేసీఆర్ దూరంగా ఉన్న విషయం తెలిసిందే. సీఎం అయిన తర్వాత తెలంగాణకు వస్తున్న ప్రధాని మోడీని రేవంత్ రెడ్డి స్వాగతం పలికే అవకాశం ఉంది. ఆయనతోపాటు అభివృద్ధి కార్యక్రమాల్లోనూ పాల్గొననున్నట్లు సమాచారం.

**ప్రధాని మోడీ తెలంగాణ షెడ్యూల్:**

మార్చి 4న ఆదిలాబాద్‌లో పర్యటించనున్నారు ప్రధాని మోడీ. ఆదిలాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అదే రోజున ఆదిలాబాద్ బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం రాజ్‌భవన్‌లో బస చేయనున్నారు ప్రధాని మోడీ.

తెలంగాణ ఇంటర్ బోర్డ్

## గుడ్‌న్యూస్

పరీక్ష కేంద్రాలకు నిమిషం
ఆలస్యం నిబంధన తొలగింపు
5 నిమిషాలు గ్రేస్ టైం
ఇవ్వాలని నిర్ణయం




● 2లో

## బీఆర్ఎస్ పాపాల్లో కేంద్రం పాత్ర

- బీజేపీ, బీఆర్ఎస్ మధ్య అలయ్ బలయ్ లేకపోతే లక్ష కోట్ల రుణం ఎలా వచ్చింది..?
- ఆ లోన్లన్నీ కేసీఆర్, కేటీఆర్ కట్టాలె..
- ఎల్ అండ్ టీకి 400 కోట్లు ఆపాం
- విజిలెన్స్ రిపోర్ట్ అందింది
- బాధ్యులపై క్రిమినల్ చర్యలుంటాయ్
- ఎన్డీఎస్ఏ విచారణను స్వాగతిస్తున్నం
- ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



● 2లో

## సిరిసిల్లలో పోటీ చేసి గెలుస్త

- కారు షెడ్డు మూసుకుంటవా
- కేటీఆర్ కు మంత్రి కోమటిరెడ్డి సవాల్
- బండి, అర్వింద్ ఎంపీ ఎలక్షన్ల తర్వాత పిచ్చిలేసి పోతరు
- రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, మార్చి 1 (అక్షరం న్యూస్):**

కేటీఆర్ కు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సవాల్ విసిరారు. తాను నల్లగొండ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, కేటీఆర్ కూడా రిజైన్ చేయాలన్నారు. సిరిసిల్లలో తాను పోటీ చేసి గెలుస్తానని, అలా అయితే కారు షెడ్డు మూసుకుంటారా..? అని ప్రశ్నించారు. శుక్రవారం మీడియాతో చిట్ చాట్ చేశారు. కేటీఆర్ ఓడితే పార్టీ క్లోజ్ చేస్తానని ప్రకటించేందుకు కేసీఆర్ సిద్ధమా..? అని ప్రశ్నించారు. తాను సిరిసిల్లలో ఓడితే రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. కేటీఆర్ కు టెక్నికల్ నాలెడ్జ్ లేదని చెప్పారు. కేటీఆర్ ఓ చిన్న

మిగతా 2లో..

## బెంగళూరులో బాంబు పేలుడు

హైదరాబాద్ పోలీసులు అలర్ట్, విస్తృత తనిఖీలు



● 2లో

# త్వరలోనే.. రైతు కమిషన్, విద్యా కమిషన్

## సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మార్చి 1 (అక్షరం న్యూస్):** త్వరలోనే రాష్ట్రంలో రైతు కమిషన్, విద్యా కమిషన్ ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. మన విద్యా విధానం ఎలా ఉండాలో ఎడ్యుకేషన్ కమిషన్ నిర్ణయిస్తుందని అన్నారు. రైతులు, కౌలు రైతుల సాధక బాధకాలు, వాళ్ల సంక్షేమం, వ్యవసాయ రంగంలో సంస్కరణలకు సంబంధించి రైతు కమిషన్ తగిన సలహాలు సూచనలు అందిస్తుందని తెలిపారు. శుక్రవారం సచివాలయంలో వివిధ సామాజిక సంస్థలు, పౌర సమాజ ప్రతినిధులతో

మిగతా 2లో..

## దమ్ముంటే.. నిజామాబాద్ ఎంపీగా పోటీ చేయ్

### కేటీఆర్ కు జీవన్ రెడ్డి సవాల్



జగిత్యాల : దమ్ము, ధైర్యం ఉంటే నిజామాబాద్ ఎంపీగా పోటీ చేయాలని కేటీఆర్ కు సవాల్ విసిరారు కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఒక్క ఎంపీ సీటు కూడా గెలుచుకోదని సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ కు%ొా% రేవంత్ కు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని కీలక వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో 90 శాతం ప్రజలు లబ్ధిపొందే సంక్షేమ కార్యక్రమం 200 యూనిట్ ఉచిత విద్యుత్ అన్నారు. త్వరలో రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు. ఎలక్షన్ నోటిఫికేషన్ ముందు ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సహాయంపై విదివిధానాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. హిందూ సంప్రదాయం గురించి మాట్లాడే నాయకులు ఆడబిడ్డలను గౌరవించడం నేర్చుకోవాలని సూచించారు.

# బీఆర్ఎస్ పాపాల్లో కేంద్రం పాత్ర

**హైదరాబాద్, మార్చి 01 (అక్షరం న్యూస్):**
బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పాపాల్లో కేంద్రం పాత్ర ఉందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన సచివాయంలో మీడియాతో చిట్ చాట్ చేశారు. రెండు పార్టీల మధ్య అలయ్ బలయ్ ఉందని, అందుకే రూ. లక్ష కోట్ల రుణం వచ్చిందని అన్నారు. మేడిగడ్డ నిర్మాణలోపం ఉన్నందున ఎల్అండ్ టీ కంపెనీకి చెల్లించాల్సిన రూ.400 కోట్ల బిల్లులను ఆపామని చెప్పారు. కాళేశ్వరంపై విజి లెన్స్ నివేదిక అందిందని, బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**ఏం పీకవోతరు అన్నరు కదా..**

మేడిగడ్డ.. ఓ బొందల గడ్డ.. ఏం పీకవోతరు అన్నోళ్లు ఇప్పుడు ఎందుకు వెళ్లారని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ లీడర్లు కమీషన్లకు కక్కుర్తి పడి తెలంగాణ రైతుల భవిష్యత్ ను పణంగా పెట్టారని అన్నారు. మేడిగడ్డ విచారణ కోసం ఎన్డీఎస్ఏ కమిటీ వెయ్యడాన్ని తాము స్వాగతిస్తున్నామని చెప్పారు. ఎన్డీఎస్ఏ ఏ సమాచారం అడిగినా ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తాను శనివారం ఢిల్లీ వెళ్తున్నానని, మేడిగడ్డ అంశంపై పలువురు నిపుణులను, అధికారులను కలుస్తానని ఉత్తమ్ చెప్పారు. నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ప్రాణహిత చేవెళ్ల ను పూర్తి చేస్తే కాంగ్రెస్ కు క్రెడిట్ వస్తదనే కుట్రతోనే కేసీఆర్ రీ డిజైన్ చేశారని చెప్పారు.

# త్వరలోనే రైతు కమిషన్, విద్యా కమిషన్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇష్టాగోష్టి ముచ్చటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన రోజు నుంచే ప్రభుత్వం ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇందిరా పార్కు వద్ద ధర్నా చౌక్‌ను తెరిచామని, ప్రజా భవన్‌ను ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు అనువుగా అందుబాటులోకి తెచ్చామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందుకే ప్రజాపాలన కార్యక్రమంలో సంక్షేమ పథకాలకు దరఖాస్తులను స్వీకరించామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, విద్యుత్ పరిస్థితి, సాగునీటి రంగం పరిస్థితిపై పూర్తి వివరాలతో అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేశామని చెప్పారు. మహిళలు, నిరుపేద కుటుంబాలకు లబ్ధి చేకూర్చేలా ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేశామని అన్నారు. రైతులు, నిరుద్యోగులకు మేలు చేసేందుకు మరిన్ని చర్యలు చేపడుతామన్నారు. ఎమ్మెల్సీ మహేష్ గౌడ్, యోగేంద్ర యాదవ్, ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ విశ్వేశ్వర్ రావు, రమ మేల్కొటే, ప్రొఫెసర్ రియాజ్, ప్రొఫెసర్ పురుషోత్తం, గాదె ఇన్నయ్య, తదితర ప్రతినిధులు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.

కౌలు రైతుల రక్షణకు అఖిలపక్ష సమావేశం..
కౌలు రైతుల రక్షణకు సంబంధించి అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని రేవంత్ చెప్పారు. అందరి సూచనలు, సలహాలు ఆధారంగా కౌలు రైతుల రక్షణకు చట్టం తీసుకురావాలనే ఆలోచనలను పంచుకున్నారు. రైతు భరోసా అనేది రైతులకు పంటలకు పెట్టుబడి సాయంగా అందించేదని, రైతు భరోసా ఎవరికి ఇవ్వాలనే దానిపై విస్తృత చర్చ జరగాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. నిస్సహాయులకు, నిజమైన లబ్దిదారులకు అవసరమైతే చెప్పిన దానికంటే ఎక్కువ సాయం చేయాలనేది ప్రభుత్వ ఆలోచనగా ఉందని చెప్పారు. పంటల బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని సీఎం ప్రకటించారు. రాష్ట్రంలో పంట మార్పిడి పథకాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరముందని, అన్ని పంటలు విస్తరించేలా రైతులు సరికొత్త విధానాలను అనుసరించాలని సీఎం రేవంత్ అన్నారు.

25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌లు నెలకొల్పుతాం..
రాష్ట్రంలో పాఠశాలలు, విద్యాలయాలను మెరుగు పరిచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని సీఎం తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకులాలను వేర్వేరు చోట్ల కాకుండా, దాదాపు 25 ఎకరాల్లో ఒకే ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌లో ఏర్పాటు చేస్తామని చెప్పారు. పైలట్ ప్రాజెక్టుగా ముందుగా కొడంగల్‌లో ఇంటిగ్రేటెడ్ క్యాంపస్ నెలకొల్పుతామని అన్నారు. దశల వారీగా అన్ని నియోజకవర్గాలకు విస్తరిస్తామన్నారు. దీంతో కుల, మత వివక్ష తొలిగిపోతుందన్నారు. విద్యార్థుల ప్రతిభా పాఠవాలతో పాటు పోటీతత్వం పెరుగుతుందని అన్నారు. గురుకులాల నిర్వహణ, పర్యవేక్షణ, అజమాయిషీ మరింత సమర్థంగా జరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు.
నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తాం..
నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తుందని రేవంత్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఉన్న చిక్కుముడులు తొలగించి ఉద్యోగాలను భర్తీ చేసినట్లు సీఎం గుర్తు చేశారు. గ్రూప్ 1, మెగా డీఎస్సీ నోటిఫికేషన్లు విడుదలయ్యాయని చెప్పారు. యూపీఎస్సీ తరహాలో టీఎస్పీఎస్సీ ద్వారా నియామకాలు చేపడతామన్నారు.

# సైబర్ మోసాలు

**పార్ట్‌టైమ్, ట్రేడింగ్ పేరుతో బాధితులకు వల**
**ప్రధాన సైబర్‌ముఠాతో కలిసి చీటింగ్**
**వేర్వేరు ఘటనల్లో నలుగురు సైబర్‌చీటర్స్ అరెస్ట్**

హైదరాబాద్ మార్చి 1(**అక్షరం న్యూస్):**
పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో రూ. 500 ఎరవేసి లక్షలు దోచేస్తున్న సైబర్‌నేరగాళ్ల ముఠాకు చెందిన ఇద్దరు నిందితులను సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. సైబర్‌క్రైమ్స్ డీసీపీ కవిత కథనం ప్రకారం.. గుజరాత్ సూరత్‌కు చెందిన అబ్దుల్లా ఫరూఖ్ జోంజున్య, ముంబైకి చెందిన సివిల్ కాంట్రాక్టర్ మహ్మద్ షోయాబ్ బాబ్లా ఖాన్ సైబర్‌నేరగాళ్ల ముఠాతో చేతులు కలిపారు. పార్ట్‌టైమ్ జాబ్ అంటూ.. మెసేజ్‌లు పెట్టి ఆ తరువాత రూ. 500 పార్ట్‌టైమ్ జాబ్ చేసినందుకు మీకు వచ్చాయంటూ ఎరవేస్తూ, ఆ తరువాత టాస్క్‌లు, పెట్టుబడి పేరుతో డిపాజిట్లు చేయిస్తున్న సైబర్‌నేరగాళ్లు అమాయకుల నుంచి లక్షల రూపాయలు దోచుకుంటున్నారు. ఈ విధంగా నగరానికి చెందిన ఒక బాధితుడిని రూ. 2.38 లక్షలు ముంచేయడంతో సైబర్‌క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన ఇన్‌స్పెక్టర్ ఎస్.నరేశ్ నేతృత్వంలోని బృందం దర్యాప్తు చేపట్టింది. బాధితుడు డిపాజిట్ చేసిన బ్యాంకు ఖాతాల ఆధారంగా నిందితుడు ముంబైకి చెందిన మహ్మద్ షోయబ్ బాబ్లా ఖాన్‌ను గత నెల 24న అరెస్టు చేశారు. అతడిచ్చిన సమాచారంతో మరో నిందితుడు అబ్దుల్లా ఫరూఖ్ జోంజున్యను రెండు రోజుల కిందట అరెస్టు చేశారు.

**ఒక్క ఖాతాలో రూ. 4.5 కోట్లు..**

సివిల్ కాంట్రాక్టర్ షోయబ్ బాబ్లా షెల్ కంపెనీల పేరుతో బ్యాంకు ఖాతాలు తెరిచి.. అబ్దుల్లా ఫరూఖ్‌కు అందిస్తుండటంతో.. అమాయకులకు మోసపూరిత మాటలు చెప్పి వాళ్ల నుంచి ఆయా ఖాతాల్లో డబ్బులు డిపాజిట్ చేయిస్తున్నాడు. ఒక్క ఖాతాలోనే రూ. 4.5 కోట్ల లావాదేవీలు జరిపినట్లు పోలీసులు గుర్తించారు. నిందితులిద్దరిని అరెస్టు చేసి, బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేశారు. నిందితులిద్దరికి 42 కేసులతో సంబంధం ఉండగా.. ఆరు కేసులు తెలంగాణ రాష్ట్రానికి చెందినవిగా పోలీసులు పేర్కొన్నారు. వివిధ బ్యాంకులకు సంబంధించి పదుల సంఖ్యలో చెక్‌బుక్‌లు, పాస్‌బుక్‌లు, డెబిట్ కార్డులు, సిమ్ కార్డులు, కంపెనీల నకిలీ రబ్బర్ స్టాంప్‌లతో పాటు రూ. 5 లక్షల నగదును నిందితుల వద్ద నుంచి సీజ్ చేశారు.

**అంతర్జాతీయ కంపెనీతో ట్రేడింగ్ అంటూ..**

వాట్సాప్, టెలిగ్రామ్‌లో పరిచయమైన సైబర్‌నేరగాళ్లు బాధితుడికి సౌత్ ఆఫ్రికాకు చెందిన ఉకుచుమ ఫైనాన్స్ సర్వీస్ (ప్రై) లిమిటెడ్ కంపెనీ ఆన్‌లైన్ స్టాక్ ట్రేడింగ్ నిర్వహిస్తుందని, అందులో ట్రేడింగ్ అకౌంట్ తెరిచి, రోజు వారీగా ట్రేడింగ్ చేస్తే భారీ లాభాలొస్తాయంటూ నమ్మించి.. రూ. 66.56 లక్షలు మోసం చేశారు. బాధితుడిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఇన్‌స్పెక్టర్ నరేశ్ బృందం దర్యాప్తు చేపట్టి.. సైబర్‌నేరగాళ్లతో చేతులు కలిపిన గుజరాత్‌కు చెందిన ఠాకూర్ కుల్దీప్ సిన్హా అరవింద్‌కుమార్, వాఘేల రుత్‌రాజ్ ఘన్‌శ్యామ్ సింగ్‌ను అరెస్ట్ చేశారు. బాధితుడితో తొలుత తక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టించి.. లాభాలు చూపించారు. ఆ తరువాత పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టించి మోసం చేశారు. ఇందులో వాఘేలా బ్యాంకు ఖాతాలు తెరిచి.. కుల్దీప్ సిన్హాకు అందిస్తున్నాడు. ప్రధాన సైబర్‌నేరగాళ్లు వాటిని వినియోగిస్తూ.. బాధితులను మోసం చేయగా వచ్చిన డబ్బును ఆయా ఖాతాల్లో డిపాజిట్ చేయిస్తున్నారు. ఈ నేపథ్యంలో నిందితులకు సంబంధించిన బ్యాంకు ఖాతాల్లో రూ. 4 కోట్ల టర్నోవర్ నిర్వహించారు. ఈ ఖాతాలపై దేశ వ్యాప్తంగా ఐదు కేసులు నమోదు కాగా, తెలంగాణలో రెండు కేసులు నమోదయ్యాయి.




# రేవంత్ సర్కారుకు గుడ్‌న్యూస్

**ఎలివేటెడ్ కారిడార్లకు కేంద్రం అనుమతి**

**హైదరాబాద్, మార్చి 01 (అక్షరం న్యూస్):**

హైదరాబాద్-కరీంనగర్ రాజీవ్ రహదారితో పాటు హైదరాబాద్ నాగ్‌పూర్ జాతీయ రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి అనుమతి ఇచ్చింది కేంద్ర రక్షణ శాఖ. హైదరాబాద్ లోని డిఫెన్స్ భూముల మీదుగా ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి లైన్ క్లియర్ అయింది.
ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ను కలిసి డిఫెన్స్ భూముల మీదుగా ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి అనుమతించాలని లేఖను అందించారు. స్పందించిన కేంద్ర ప్రభుత్వం ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి శుక్రవారం ఉదయం అనుమతులు జారీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ప్రధాని నరేంద్రమోడీకి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రక్షణ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎనిమిదేండ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్యకు పరిష్కారం లభించటంతో ఉత్తర తెలంగాణ దిశగా రవాణా మార్గాల అభివృద్ధికి మార్గం సుగమమైంది, హైదరాబాద్ నుంచి శామీర్‌పేట, హైదరాబాద్ నుంచి మేడ్చల్ దిశగా ట్రాఫిక్ ఇబ్బందులు తొలిగిపోనున్నాయి. కాగా, హైదరాబాద్ నుంచి కరీంనగర్-రామగుండం పట్టణాలను కలిపే రాజీవ్ రహదారిలో ప్యారడైజ్ జంక్షన్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు 6 లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం, ఎంట్రీ, ఎగ్జిట్ ర్యాంపుల నిర్మాణానికి మొత్తంగా 11.30 కిలోమీటర్ల కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల భూమి అవసరమని రక్షణ శాఖ మంత్రికి సీఎం రేవంత్ విజప్తి చేశారు.
నాగ్‌పూర్ హైవే (ఎన్‌హెచ్-44)పై కండ్లకోయ సమీపంలోని ప్యారడైజ్ జంక్షన్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఎలివేటెడ్ కారిడార్ మొత్తంగా 18.30 కిలోమీటర్ల మేర ప్రతిపాదించామని, ఇందులో 12.68 కిలోమీటర్ల మేర ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి, నాలుగు ప్రాంతాల్లో ఎగ్జిట్, ఎంట్రీలకు, భవిష్యత్తులో డబుల్ డెక్కర్ (మెట్రో కోసం) కారిడార్, ఇతర నిర్మాణాలకు మొత్తంగా 56 ఎకరాల రక్షణ శాఖ భూములు బదిలీ చేయాలని రక్షణ శాఖ మంత్రికి ముఖ్యమంత్రి విజప్తి చేశారు. ఈ ప్రతిపాదనలకు ఇప్పుడు కేంద్రం అనుమతులు ఇవ్వడంతో ఉత్తర తెలంగాణ దిశగా రవాణా మార్గాల అభివృద్ధికి మార్గం సుగమమైంది. మరోవైపు, నిజామాబాద్, ఆదిలాబాద్, ఇటు కరీంనగర్ రామగుండం వెళ్లేందుకు సికింద్రాబాద్ ఏరియాలోని అత్యంత ఇబ్బందికరంగా మారిన ట్రాఫిక్ సమస్య తొలిగిపోనుంది.



# మిర్చి రైతుల కన్నెర్ర

**కడుపు మండి.. రోడ్డెక్కి**
**గిట్టుబాటు ధర కోసం ఖమ్మం మార్కెట్ ఎదుట ఆందోళన**
**సర్కారు ఆరా.. అధికారుల తీరుపై మంత్రి తుమ్మల అసహనం**



**ఖమ్మం, మార్చి 01 (అక్షరం న్యూస్):**
మిర్చి పంటకు కనీస మద్దతు ధర లభించడం లేదని శుక్రవారం రైతులు కన్నెర్ర చేశారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. ఈ వ్యవహారంపై సర్కారు ఆరా తీసింది. మార్కెటింగ్ అధికారుల తీరుపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు. రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా చూడాలని ఆదేశించారు. వివరాలు ఇలా.. ఖమ్మం ఏఎంసీకి జిల్లా నుంచేకాక భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల నుంచి మిర్చి తరలివస్తున్నది. రోజుకు కనీసం 60 వేల బస్తాలకు తగ్గడం లేదు. వ్యాపారులు రోజూ ఉదయం నిర్వహించే జెండాపాటలో ధర తగ్గిస్తుండటం, జెండాపాటలో ఖరీదుదారుల మధ్య పోటీ లేకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జెండాపాటలో మిర్చి క్వింటాల్ గరిష్ఠ ధర రూ.20,800 పలికింది. జెండాపాటకు ఒకరిద్దరు ఖరీదుదారులు మాత్రమే రావడం, మరోవైపు కొందరు వ్యాపారుల గుమస్తాలు పంటకు ఏదో ఒక ధరకు కొనుగోలు చేస్తుండటంతో రైతులు మండిపడుతూ మార్కెట్ ఎదుట ఆందోళనకు దిగారు. ఒక దశలో మార్కెట్ యార్డు గేట్లను మూసి వేసే ప్రయత్నం చేశారు. సమాచారం అందుకున్న మార్కెట్ కమిటీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, మార్కెటింగ్‌శాఖ అధికారి ఎంఏ అలీం, ఉద్యాన అధికారి రమణ, త్రీటౌన్ సీఐ రమేశ్ రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోవడంతో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ వచ్చి రైతులతో మాట్లాడారు. పంట నాణ్యతను బట్టే క్రయ విక్రయాలు జరుగుతాయని, జెండా పాటకు ఖరీదుదారులంతా వస్తారని చెప్పడంతో రైతులు శాంతించారు.
**మంత్రి తుమ్మల ఫైర్**
ఖమ్మం మార్కెట్‌లో మిర్చి రైతుల ఆందోళనపై మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరా తీశారు. ఈ మేరకు శుక్రవారం సచివాలయంలో మార్కెటింగ్ డైరెక్టర్‌తో సమీక్ష నిర్వహించారు. రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా చూడాలని ఆదేశించారు.

## ఎంపీ, ఎమ్మెల్యేల శరీరాల్లో చిప్ పెట్టాలా..!

సుప్రీంకోర్టు కొట్టివేసింది. చట్టసభ సభ్యులకు సైతం గోప్యతాహక్కు ఉంటుందని గుర్తు చేసింది. 24 గంటలూ నేతల కదలికల ను పర్యవేక్షించేందుకు వారి శరీరంలో చిప్ పెట్టాలా? అని పిటిషనర్ ను ప్రశ్నించింది. ఇటువంటి అంశాలతో కోర్టు సమయం వృథా చేస్తే రూ.5 లక్షల జరిమానాకు సిద్ధంగా ఉండాలని పిటిషనర్ ను హెచ్చరించింది. ఎంపీలు, ఎమ్మెల్యేలను గమనించేలా కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ ఢిల్లీకి చెందిన సురీం దర్నాథ్ కుంద్రా సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం పరిశీలించింది. అనంతరం ఇలాంటి అంశాలతో రావడం కోర్టు సమయాన్ని వృథా చేయడమేనంటూ పిటిషనర్ ను మందలించింది. పిటిషనర్ అంగీకరించడంతో ఎటువంటి జరిమానా విధించకుండా పిటిషన్ ను కొట్టివేసింది.

## సిరిసిల్లలో పోటీ చేసి గెలుస్త

పిలగాడని, తన స్థాయి కేటీఆర్ ది కాదని అన్నారు. కేటీఆర్ కు క్యారెక్టర్ లేదని, లక్షల కోట్లు మాత్రమే ఉన్నాయని విమర్శించారు. కేటీఆర్ 200 కోట్లు ఖర్చు పెట్టి కేవలం 30 వేల ఓట్ల మెజార్టీతో గెలిచారని, తానైతే రాజీనామా చేసేవాడినని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. బండి సంజయ్, అర్వింద్ పెద్ద లీడర్లు అనుకుంటున్నారని, ఎంపీ ఎన్నికల తర్వాత పిచ్చి లేసి పోతారని అన్నారు. వీళ్లిద్దరూ పొలిటికల్ లీడర్లు కాదని గాల్లో గెలిచారన్నారు. బ్రేకింగ్ కోసం మాత్రమే మాట్లాడుతారని విమర్శించారు. ఆ నలుగురు ఎంపీలు రాష్ట్రం కోసం ఎప్పుడూ పార్లమెంటులో మాట్లాడలేదని అన్నారు.

## తెలంగాణ ఇంటర్ బోర్డ్ గుడ్‌న్యూస్

**హైదరాబాద్, మార్చి 1 (అక్షరం న్యూస్):**
తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ సంచలన నిర్ణయం తీసుకుంది. పరీక్ష కేంద్రాలకు నిమిషం ఆలస్యం నిబంధన తొలగించింది. 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా పరీక్ష రాసేందుకు అనుమతించాలని నిర్ణయించింది. ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు 5 నిమిషాలు గ్రేస్ టైం ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు 9 గంటల తర్వాత వచ్చిన విద్యార్థులను అనుమతించని అధికారులు. తాజా నిర్ణయంతో విద్యార్థులకు భారీ ఊరట లభించనుంది. అనేక మంది విద్యార్థులు ఒక నిమిషం నిబంధనతో పరీక్షలకు దూరమవుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా ఇంటర్మీడియట్ బోర్డు నిర్ణయం విద్యార్థులకు భారీ ఊరట కల్పించనుంది.

కాగా, పరీక్షకు ఆలస్యమయ్యాడనే కారణంతో అధికారులు అనుమతించడంతో ఫిబ్రవరి 29న ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న విషయం విధితమే. నిర్దిష్ట కారణాల వల్ల విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఆలస్యంగా చేరుకుంటే ఐదు నిమిషాలు గ్రేస్ పీరియడ్ ను అనుమతించాలని ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారులు ఆయా జిల్లాల అధికారులకు, సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్లకు స్పష్టం చేశారు. దీంతో ట్రాఫిక్, ఇతర కారణాలతో పరీక్ష కేంద్రాలకు కొంత ఆలస్యంగా చేరుకునే విద్యార్థులకు ఊరట లభించనుంది.

## మాపై కోపాన్ని.. రైతులపై చూపొద్దు

పునరుద్ధరించాలని కోరుతున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. మేడిగడ్డలో చిన్న సమస్యను భూతద్దంలో పెట్టి పెద్దదిగా చూస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టే నిష్ఫలమైందని, దీని ద్వారా రూ. లక్ష కోట్లు కొట్టుకుపోయాయని దుష్ప్రచారం చేయడం సరికాదు. తమపై ఏదైనా కోపం, రాజకీయ వైరం ఉంటే తీర్చుకోండి. మేడిగడ్డను మరమ్మతులు చేయొచ్చని నిపుణులు చెప్పారు. అధికారులు, నిపుణులతో కమిటీ వేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని కేటీఆర్ తెలిపారు. వరదలు వచ్చేలోగా మేడిగడ్డలో దిద్దుబాటు చర్యలు చేపట్టి, దాన్ని సురక్షితమైన స్థితికి తేవాలన్నారు మాజీ మంత్రి కేటీఆర్. మేడిగడ్డ విషయంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. సాగునీరు లేక ఇప్పటికే కరీంనగర్‌తో పాటు ఇతర జిల్లాల్లోనూ పంటలు ఎండిపోయే పరిస్థితులు వచ్చాయి. వానాకాలం లోగా రిపేర్లు పూర్తి చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలని రేవంత్ సర్కారును కేటీఆర్ డిమాండ్ చేశారు.

## బెంగళూరులో బాంబు పేలుడు

**హైదరాబాద్, మార్చి 1 (అక్షరం న్యూస్):**
బెంగళూరులోని రామేశ్వరం కేఫ్‌లో శుక్రవారం జరిగిన పేలుళ్ల ఘటనలో తొమ్మిది మందికి గాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు అప్రమత్తమయ్యారు. హైదరాబాద్ నగరంలోని పలుచోట్ల తనిఖీలు చేపట్టారు. జూబ్లీ బస్టాండ్, ఎంజీబీఎస్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ తోపాటు వివిధ ప్రాంతాల్లో తనిఖీలు చేస్తున్నారు. బెంగళూరు రామేశ్వరం కేఫ్‌లో బాంబు పేలుడు కర్ణాటక రాజధాని బెంగళూరులోని ప్రముఖ రామేశ్వరం కేఫ్?లో జరిగిన పేలుడు తీవ్ర కలకలం రేపింది. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది గాయపడినట్లు పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తునట్లు చెప్పారు. కుందనహళ్లిలోని రామేశ్వరం కేఫ్?లో ప్రమాదం జరిగినట్లు సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక దళాలు, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. ఈ ప్రమాదం మధ్యాహ్నం జరిగినట్లు చెప్పారు. తెలంగాణ పర్యటనకు ప్రధాని మోడీ: సీఎం రేవంత్ రెడ్డికి పీఎంవో ఆహ్వానం మరోవైపు ప్రమాదానికి గ్యాస్ సిలిండర్ కారణం కాదని తేలటం వల్ల వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. కుందనహళ్లిలోని రామేశ్వరం కేఫెలో గ్యాస్ లీక్ అయినట్లు మధ్యాహ్నం 1.08గంటలకు సమాచారం అందినట్లు అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. తమ అధికారులు, సిబ్బందితో కలిసి ఘటనాస్థలానికి వచ్చే సరికి మంటలు లేవని అగ్నిమాపక శాఖ డైరెక్టర్ తెలిపారు. కేఫెలో ఆరుగురు కస్టమర్లతో కలిసి కూర్చున్న మహిళ వెనకాల బ్యాగ్ పేలిపోయిందన్నారు. హ్యాండ్‌బ్యాగ్‌లోని అనుమానిత పదార్థం వల్లనే పేలుడు జరిగి ఉంటుందని అనుమానిస్తున్నట్లు అగ్నిమాపక శాఖ డైరెక్టర్ తెలిపారు. అయితే ఆ బ్యాగ్ ఎవరిది అనే విషయం తెలియదన్నారు.

## తెలంగాణ పర్యటనకు ప్రధాని మోడీ: సీఎం రేవంత్ రెడ్డికి పీఎంవో ఆహ్వానం

ప్రధాని నరేంద్ర మోడీ మార్చి మొదటి వారంలో తెలంగాణ రాష్ట్రంలో పర్యటించనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రధాని మోడీ పర్యటనకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం పంపింది ప్రధానమంత్రి కార్యాలయం. మార్చి 4, 5 తేదీల్లో ఆదిలాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో పర్యటించనున్న ప్రధాని మోడీ.. పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనాల్సింది పీఎంవో సీఎంను కోరింది. దీంతో రేవంత్ హాజరు విషయం ఆసక్తిగా మారింది. కాగా, గతంలో ప్రధాని మోడీ రాష్ట్రానికి వచ్చినప్పుడల్లా.. ప్రధాని కార్యక్రమాలకు అప్పటి సీఎం కేసీఆర్ దూరంగా ఉన్న విషయం తెలిసిందే. సీఎం అయిన తర్వాత తెలంగాణకు వస్తున్న ప్రధాని మోడీని రేవంత్ రెడ్డి స్వాగతం పలికే అవకాశం ఉంది. ఆయనతోపాటు అభివృద్ధి కార్యక్రమాల్లోనూ పాల్గొననున్నట్లు సమాచారం.
**ప్రధాని మోడీ తెలంగాణ షెడ్యూల్:**
మార్చి 4న ఆదిలాబాద్‌లో పర్యటించనున్నారు ప్రధాని మోడీ. ఆదిలాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అదే రోజున ఆదిలాబాద్ బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం రాజ్‌భవన్‌లో బస చేయనున్నారు ప్రధాని మోడీ. ఇక, మార్చి 5న సంగారెడ్డిలో పర్యటించనున్నా ప్రధాని మోడీ. సంగారెడ్డిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనల అనంతరం బహిరంగసభలో ప్రధాని మోడీ ప్రసంగిస్తారు. కాగా, రాష్ట్రంలో బీజేపీ విజయ సంకల్ప యాత్రలు జోరుగా సాగుతున్నాయి. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం సాధించిన విజయాలతో పాటు కాంగ్రెస్ కుంభకోణాలు, బీఆర్ఎస్ వైఫల్యాలను బీజేపీ నేతలు ప్రజలకు తెలియజేస్తున్నారు. 17 పార్లమెంట్ నియోజకవర్గాలు, 114 అసెంబ్లీ సెగ్మెంట్లలో 5,500 కిలోమీటర్ల మేర యాత్రలు సాగనున్నాయి. 106 సమావేశాలు, 102 రోడ్ షోలు ఇతర కార్యక్రమాలు నిర్వహించనున్నారు.



# బంజారాల ఆరాధ్యుడు సేవాలాల్ మహారాజ్ కారణ జన్ముడు "

- గిరిజనుల అభ్యున్నతికి సేవాలాల్ అందించిన సేవలు శాశ్వతం
- సేవాలాల్ జీవితాన్ని నేటితరం ఆదర్శనంగా తీసుకోవాలి ,సేవాలాల్ స్ఫూర్తితో హక్కుల సాధనకోసం పోరాడాలి
-నియోజవర్గంలో బంజారాభవన్, కోమరంభీం భవన్ నిర్మాణానికి కృషి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- ఉల్లాసంగా..ఉత్సహంగా సేవాలాల్ జయంతి వేడుకలు

**భద్రాద్రి జిల్లా/ లక్ష్మీదేవిపల్లి/ మార్చ్.01/ అక్షరం న్యూస్ :**

ఆనాధలను, అభాగ్యులకు, నిస్సహాయ స్థితిలో వున్న వారిని అక్కున చేర్చుకొని వారి జీవితాలకు భరోసా కల్పించిన బంజారాల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ మహారాజ్ ధన్యజీవి అని అయన అడుగుజాడల్లో నేటితరం బంజారాలు ప్రయాణించాల్సిన అవసర ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండలం, బోరింగ్ తండా గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అధికారిక ఉత్సవంలో పాల్గొని మాట్లాడారు. తొలుత జన్మదిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పేదరికం, నిరక్షరాస్యత, నాగరికత కారణాలతో లంబాడా గిరిజనులు చేదు వ్యసనాల్లో కూరుకుపోతున్న రోజుల్లో వారిలో మార్పు తెచ్చేందుకు సేవాలాల్ అలుపెరగకుండా కృషి చేశాడన్నారు. భక్తిభావం, సేవాగుణం కలిగివున్న సేవాలాల్ నిస్సహాయులకు సేవ చేస్తూనే చెడుమార్గంలో పయనించేవారికి ధిశానిర్ధేశం చేస్తూ సమాజహితంకోసం ఎనలేని కృషి చేశాడన్నారు. సేవాలాల్ ను స్ఫూర్తిగా తీసుకొని గిరిజన చట్టాలను నీరుగారుస్తూ హక్కులను లాక్కుంటున్న పాలకులపై పోరాడాలన్నారు. నియోజవర్గంలో బంజారాభావన్, కొముురంభీం భవన్ నిర్మాణాలు మంజూరు చేయించేందు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఏజెన్సీలో గిరిజనులు అనాదిగా సాగుచేసుకుంటున్న



పోడుసాగు చేసుకుంటున్న వారికి పెండింగ్ పట్టాల కోసం, అంబసత్రం దేవాదాయ భూములకు, పేదల సాగులో వున్నా రెవిన్యూ భూములకు పట్టాల మంజూరి కోసం ప్రభుత్వంపై వత్తిడి తెస్తానని తెలిపారు. కార్యక్రమంలో సంత్ సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ కన్వీనర్ భూక్యా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి తహసీల్దార్లు పుల్లయ్య , కే అర్ కే వి ప్రసాద్, కృష్ణ, ఏ ఈ రామకృష్ణ , డిటి లు లక్ష్మణ్ అంజద్ పాషా, వినయ్ శీల, అర్ ఐ లక్ష్మీదేవి పల్లి రాంబాబు, కమిటీ సభ్యులు ఎంపీటీసీ గోవింద్ కొత్తగూడెం చుంచుపల్లి లక్ష్మీదేవిపల్లి , తహశీల్దార్లు పుల్లయ్య, కె ఆర్ కె వి ప్రసాద్, కృష్ణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి మురళి,పిఎసిఎస్ చైర్మన్ మండే హనుమంతరావు, ఎంపిటిసిలు గోవింద్, రుక్మిణి, కున్సిలర్ జమలయ్యా, లక్ష్మీదేవి మండల ప్రజలు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ బ్యాంక్ హెడ్ క్యాషియర్ చిట్టూరి నాగరాజు కు ఘన వీడ్కోలు సభ

నాగరాజు శేష జీవితం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అర్.యం :శ్రీనివాస రామారావు

నాగరాజు సేవలు మరువలేనివి బ్యాంక్ మేనేజర్ : జగన్

**భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ మార్చ్.01/ అక్షరం న్యూస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ యస్.బి.ఐ బ్యాంక్ హెడ్ క్యాషియర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న చీట్టూరి నాగరాజు శుక్రవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ బాదావత్ జగన్ అధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమములో ముఖ్య అతిథిగా కొత్తగూడెం జిల్లా రీజనల్ మేనేజర్ శ్రీనివాస రామారావు పాల్గొన్నారు. అనంతరం బ్యాంక్ సిబ్బంది తో కలిసి నాగరాజు కు పుష్ప గుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అర్.యం శ్రీనివాస రామారావు ,మేనేజర్ జగన్ మాట్లాడుతూ నాగరాజు తన యొక్క ముప్పై ఏనిమిది సంవత్సరాలు తన ఉద్యోగ రీత్యా తన యొక్క బాధ్యతను సక్రమముగా నిర్వర్తించి అందరితో శబాష్ అనిపించుకున్నారని, ఒక బ్యాంక్ లో క్యాషియర్ గా బాధ్యతలు నిర్వహించాలంటే ఏకాగ్రత ముఖ్యమని, తను చేసే పని తప్ప వేరే ఏమి ఆలోచించకుండా చేయాలని, చెక్కులు మరియు పత్రాలపై సంతకాలు ధ్రువీకరించడంలో, కస్టమర్లకు మద్దతు అందించడం, రోజు వారి నగదు ప్రవాహాన్ని నిర్వహించడం మరియు రికార్డ్ చేయడం, అనుమానస్పద లావాదేవీల గురించి వినియోగదారులకు తెలియజేయడం చెక్కులు, చెల్లింపు ఆర్డర్లు మరియు డిమాండ్ డ్రాఫ్ట్ లు జారీచేయడం ,ఇలా అనేక బాధ్యతలు ఉంటాయని, వీటిలో మన నాగరాజు మంచి దిట్ట ,వృత్తి పరంగా చాలా క్రమశిక్షణ కలిగిన వ్యక్తి నాగరాజు అతని సేవలు మరువలేనివని, నాగరాజు పదవి విరమణ చాలా బాధాకరమని, వృత్తి పరంగా చాలా అలిసిపోయిన తను మనసు సంతోషంగా



ఉండాలని, వారి శేష జీవితం సుఖ సంతోషాలతో ఆయువు ఆరోగ్యాలతో నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని అర్.యం. శ్రీనివాస రామారావు, మేనేజర్ జగన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో నాగరాజు మాట్లాడుతూ తన యొక్క అనుభవాన్ని అందరితో పంచుకున్నారు.ఈ కార్యక్రమములో చీఫ్ మేనేజర్ వడ్డే ఆంజనేయ, రమేష్ కుమార్, హెచ్.అర్ మేనేజర్ రవి, డిప్యుటి మేనేజర్ కృష్ణ మూర్తి ,అసిస్టెంట్ మేనేజర్ రాకేష్, క్యాషియర్ సాయి లక్ష్మీ, సాయి కృష్ణ, క్లర్క్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనుల్లో అలసత్వం వద్దు "

-పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే భాధ్యత మనదే ,విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు...

- పారిశుద్ధ్య సిబ్బంది,ఆటో డ్రైవర్ల తో ప్రత్యేక సమావేశం నిర్వహించిన చైర్పర్సన్ : కాపు సీతాలక్ష్మి

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చ్.01/ అక్షరం న్యూస్ :**

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత శానిటరీ వర్కర్లదే అని, వార్డుల్లోని ప్రజలందరూ సహకరిస్తున్నప్పుడూ పనిచేయకుండా విధుల్లో నిరక్ష్యం వహించడం సరికాదని మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. ప్రజల నుంచి, మున్సిపల్ కౌన్సిలర్ల నుంచి వస్తున్న ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకొని శుక్రవారం పట్టణంలోని ప్రగతిమైదాన్ లో స్వచ్ఛ ఆటోడ్రైవర్లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఆటోల పనితీరు ఏ విధంగా ఉంది, రిపేర్ చేయించాల్సిన వాహనాలు ఎన్ని ఉన్నాయి, ప్రతీ వాహనం వార్డులలో ఇంటింటికీ తిరిగి చెత్తను సేకరిస్తున్నాదా? లేదా? ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను శానిటరీ ఇన్స్పెక్టర్లు ఎందుకు స్పందించడం లేదంటూ ప్రశ్నించి, పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని 36వార్డులకు 42 స్వచ్ఛ ఆటోలను కేటాయించినప్పటికీ ఎక్కడపడితే అక్కడ పారిశుద్ధ్య పనుల్లో లోపం కనిపించడానికి గల కారణాలను తెలుసుకున్నారు. ప్రతీ వాహన డ్రైవర్ ఉదయం 5 గంటలకే పనులను ప్రారంభించాలని, పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని స్పష్టం చేశారు. గతంలో క్లీన్ కొత్తగూడెంగా అవార్డులు తీసుకున్న ఈ పట్టణం ప్రస్తుతం దుర్గంధంగా మారిందని ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఇది ఎంత వరకు సమంజసమని సిబ్బందిని ప్రశ్నించారు. ఇకపై పారుశుద్య పనుల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా



ప్రతీ గల్లీ, ప్రధాన రోడ్లన్నీ శుభ్రంగా ఉంచాలని శానిటరీ ఇన్స్పెక్టర్లుకు, జవాన్లను ఆదేశించారు. వారంరోజుల్లోగా పారిశుద్ధ్య సిబ్బంది, జవాన్లు, ఆటోడ్రైవర్ల పనితీరులో మార్పులురావలని, విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకునేందుకు సైతం వెనుకాడబోమని హెచ్చరించారు. అనంతరం ప్రగతిమైదానంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సమావేశంలో వార్డు కౌన్సిలర్లు వేముల ప్రసాద్ బాబు, తలుగు అనిల్, మున్సిపల్ డీఈ రవికుమార్, ఏఈ రాము, శానిటరీ ఇన్స్పెక్టర్ ఆశోక్ చౌహాన్, వీరభద్రచారి, తదితరులు పాల్గొన్నారు..

# కిడ్నీ బాధితునికి ఆర్థిక సహాయం అందజేత



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 01 అక్షరం న్యూస్::**

లయన్స్ క్లబ్ డైరెక్టర్స్ సెంటినరీ కాలనీవారి సహకారంతో డయాలసిస్ బాధితునికి గురువారం ఆర్థిక సహాయం అందజేత..కల్వచర్ల గ్రామానికి చెందిన బత్తిని నర్సయ్య డయాలసిస్ సమస్యతో బాధపడుతున్నారానే విషయాన్ని తెలుసుకొని మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి సహాయం చేయాలని నిర్ణయం తీసుకొని లైన్స్ క్లబ్ సెంటినరికాలనీ వారి దృష్టికి తీసుకురాగా వెంటనే లైన్స్ క్లబ్ డైరెక్టర్స్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ ,బెల్లం శ్రీనివాస్ స్పందించి సహాయం చేయడానికి ముందుకు రాగా మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి, లైన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో బాధిత కుటుంబానికి 5000రూపాయలు నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ లైన్స్ క్లబ్ సభ్యులు అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి సహాయం చేయడానికి వీలైనంతవరకు సిద్ధంగా ఉంటారని ,విషయం తెలిపిన వెంటనే స్పందించిన లైన్స్ క్లబ్ డైరెక్టర్స్ డాక్టర్ శరణ్య మారుతి, బెల్లం శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు కళాధర్ రెడ్డి, తీగల శ్రీధర్,నవీన్ పాల్గొన్నారు.

# కేటీఆర్ బృందానికి బిఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం

**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), మార్చి 1:**

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో చేపట్టిన మేడిగడ్డ బస్సు యాత్రకు మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై బిఆర్ఎస్ శ్రేణ లు శుక్రవారం ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో జడ్పీటీసి బొల్లం అజయ్ మణికంఠ, బీఆర్ఎస్ నాయకులు మారజోడు రాంబాబు, వై.కుమార్ గౌడ్, వారాల రమేష్, దొనికెల రమాదేవి, నామాల బుచ్చయ్య, పోకల శివకుమార్, మహమ్మద్ బాసుమియా, గొరిగ రవి , ముసి పట్ల విజయ్, చెంచు రమేష్, వడ్లకొండ శివప్రసాద్, శ్రావణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యసభ సభ్యుడిని కలిసిన తాటికొండ వెంకటేష్

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), మార్చి 1:**

నూతనంగా రాజ్యసభకు ఎన్నికయిన అనిల్ కుమార్ యాదవ్ ను మండలంలోని కోమల్ల గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు తాటికొండ వెంకటేష్ యాదవ్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శుబాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని రాజ్యసభ సభ్యుడిని కోరగా సానుకూలంగా స్పందించినట్లు తాటికొండ వెంకటేష్ యాదవ్ తెలిపారు.



# గ్రామ పంచాయతీకి సిమెంటు బెంచీలు వితరణ




**కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 01 (అక్షరం న్యూస్)**

తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన కీ.శే.కర్నెబత్తుల వెంకటయ్య (ఎస్.ఓ) జ్ఞాపకార్థం వారి మనవడు కర్నెబత్తుల మనోహర్ సిమెంట్ బెంచీలను గ్రామ ప్రజల సౌకర్యార్థం శుక్రవారం గ్రామపంచాయతీకి వితరణ చేశారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది మాట్లాడుతూ గ్రామ ప్రజల సౌకర్యార్థం కూర్చునేందుకు రెండు సిమెంట్ బెంచీలు బహుకరించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా మనోహర్ ను గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి పద్మ, ఎంపీటీసీ పుప్పాల కనకయ్య, కారోబారి బుడిగే అంజయ్య, గట్టు వెంకటేష్ పాల్గొన్నారు.

# నూతన ఎస్సైకి బిజెపి నాయకుల సన్మానం

**జనగామ జిల్లా / రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) మార్చి1:**

భారతీయ జనతా పార్టీ రఘునాథపల్లి మండల అధ్యక్షులు పుప్పాల వేణు ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన ఎస్సై నరేష్ ను కలిసి శాలువాతో సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేశం యాదవ్, జిల్లా కార్యదర్శి వల్లాల ఉపేందర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు వెంకట రెడ్డి, మరికాల వెంకటరెడ్డి, కోడెలయాదగిరి, ముప్పిడి అనిల్ చందర్, నాయక్ అఖిల్ అంజి అన్ని గ్రామాల పోలింగ్ బూత్ అధ్యక్షులు మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు



# కలిసికట్టుగా వేములవాడను అభివృద్ధి చేసుకుందాం....!

-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

-పలు సంఘాల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్.



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చి - 01 (అక్షరం న్యూస్):**

కలిసికట్టుగా వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్దాం అని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు..శుక్రవారం వేములవాడ పట్టణంలోని 14 కుల సంఘ భవన నిర్మాణానికి ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు.. ఎమ్మెల్యేగా గెలిచి మొట్టమొదటిసారి కుల సంఘాల్లోకి వచ్చినందుకు ప్రభుత్వ విప్ ను ఘనంగా సన్మానించారు..మహాలక్ష్మి వీధిలోని శాలివాహన సంఘం, శ్రీ మహాలక్ష్మి ముదిరాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు..ప్రభుత్వం విప్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పలు కుల సంఘ భవనాల నిర్మాణానికి నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు..గత ఎన్నికల్లో నా విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటాను అన్నారు.. మీరు నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రభుత్వ పెద్దలు నాకు ప్రభుత్వ విప్ గా అవకాశం కల్పించారని అన్నారు.. నా ఎమ్మెల్యే పదవిని వేములవాడ నియోజకవర్గ ప్రజలకు అంకితం చేశానన్నారు..మనమందరం కలిసికట్టుగా ఉంటూ వేములవాడ పట్టణంతో పాటు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్దాం అన్నారు..

# ఘనంగా తరాల అర్చన వీరేష్ యాదవ్ జన్మదిన వేడుకలు



**మహబూబాబాద్/కేసముద్రం/మార్చి 1/అక్షరం న్యూస్:**

-కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తరాల వీరేష్ యాదవ్ సతీమణి తరాల అర్చన జన్మదిన వేడుకలను స్టేషన్ పరిధిలోని అంగనవాడి సెంటర్లలో కేసముద్రం స్టేషన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ప్రభురాణి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాలలోని పిల్లలకు ఆట సామాగ్రి కిట్లతోపాటు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం నిరుపేద కుటుంబాలకు ఒక క్వింట బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ దుర్గ,అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు....

# అక్షయ క్లాత్ మార్ట్ ప్రారంభ వేడుకలో తుంబూరు దయాకర్ రెడ్డి..



**ఖమ్మం/ తల్లాడ మార్చి 1 (అక్షరంన్యూస్)**

ఖమ్మం:నగరంలోని కస్పా బజార్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ క్లాత్ మార్ట్ ప్రారంభోత్సవ వేడుకను శుక్రవారం నిర్వహించగా.. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీకారం చుట్టారు. అనంతరం ఖమ్మం డిప్యూటీ మేయర్ షేక్ ఫాతిమా జోహరా, కార్పొరేటర్ కమర్తపు మురళి తో కలిసి మాట్లాడారు. ఆధునిక హంగులతో ఏర్పాటైన ఈ క్లాత్ మార్ట్ అనతి కాలంలోనే విశేష జనాదరణ పొందాలని ఆకాంక్షించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త డిజైన్లు ఉండాలని, ధరలు సామాన్యులకు కూడా అందుబాటులో ఉండాలని మార్ట్ నిర్వాహకులకు దయాకర్ రెడ్డి సూచించారు.

# కేసిరెడ్డి పల్లిలో ఘనంగా సుపరిపాలన దినోత్సవం



**బచ్చన్నపేట/మార్చి1/ అక్షరం న్యూస్:**

బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి లో ఎంపీయూ పీఎస్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. డీఈవోగా బి. శ్రీకర్, ఎంఈవోగా కందారపు అనిష్ చారి, హెచ్ఎంగా జి. సంకీర్తన, ఉపాధ్యాయులుగా సృజన, సిరి, వర్షిత్, అశ్వత్ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం కేశవరావు, ఉపాధ్యాయులు సత్తిరెడ్డి పాల్గొన్నారు.

# వారం రోజుల్లో సీఎం హెూదాలో వేములవాడ రాజన్న దర్శనానికి రేవంత్ రెడ్డి...!

## రేపో మాపో అధికారికంగా సమాచారం వెలువడే అవకాశం.

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చి - 01 (అక్షరం న్యూస్):**

ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైదక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో అత్యంత వైభవపేతంగా జరిగే మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని ముఖ్యమంత్రి హెూదాలో మొట్టమొదటిసారిగా రేవంత్ రెడ్డి స్వామివారిని దర్శించుకోవడానికి వస్తున్నట్లు విశ్వసనీయమైన సమాచారం అందుతుంది. ముందుగా సిరిసిల్లకు హెలికాప్టర్ లో వచ్చి పలు కార్యక్రమాల్లో పాల్గొని రాజన్న ను దర్శించుకొనునున్నట్లు సమాచారం. అనంతరం రాజన్న ఆలయ గుడి చెరువులో నిర్వహించే సమావేశంలో అయన పాల్గొననున్నారు. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన షెడ్యూల్ రేపో మాపో అధికారికంగా వెలువడే అవకాశం ఉంది..



# ఉమ్మడి ఖమ్మం జిల్లాకు భారీగా ఎంపీ నిధులు

**-201 పనులకు రూ.9.38 కోట్లు మంజూరు...**
**-మొత్తం రూ.9.80 కోట్లకు ప్రతిపాదనలు...**
**-సీసీ రోడ్లు, కల్వర్టులు, కాంపౌండ్ గోడల నిర్మాణానికి,**
**కరెంట్ పోల్స్,కొత్త లైన్ల ఏర్పాటుకు ఎంపీ నిధులు కేటాయింపు...**
**-వందశాతం ఎంపీ నిధులు సద్వినియోగం...**
**-బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత,**
**-ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు వెల్లడి...**



**ఖమ్మం/ తల్లాడ మార్చి 1 (అక్షరంన్యూస్)**
ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించి తన ఎంపీ నిధుల నుంచి మొత్తం 218 పనులకు రూ.9 కోట్ల 80 లక్షలకు ప్రతిపాదనలు పంపగా, ఇప్పటి వరకు 201 పనులకు గాను రూ.9 కోట్ల 38 లక్షలు మంజూరైనట్లు బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తన పదవీ కాలంలో వంద శాతం ఎంపీ నిధులను సద్వినియోగం చేసుకున్నామని పేర్కొన్నారు. మంజూరైన ఎంపీ నిధులను సీసీ రోడ్లు, కల్వర్టులు, స్కూల్, హెల్త్ సెంటర్, అంగన్‌వాడీ భవనాల కాంపౌండ్ గోడల నిర్మాణానికి, కరెంట్ పోల్స్, కొత్త లైన్ల ఏర్పాటుకు ఖర్చు చేయడం జరుగుతుందని చెప్పారు.ఈ మొత్తం నిధుల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 19 పనుల కోసం రూ.79 లక్షల 50 వేలు , ఖమ్మం జిల్లాకు రూ.4 కోట్ల 14లక్షల,60వేలు కేటాయించినట్లు నామ పేర్కొన్నారు. పార్టీ స్థానిక ప్రజా ప్రతినిధులు, బడుగు , బలహీన వర్గాలు, ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని, అన్ని వర్గాల వారికి ఎంపీ నిధులు కేటాయించినట్లు చెప్పారు. మధిరలో ఎస్సీ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి రూ. 20 లక్షలు, జిలుగుమాడు జడ్పీ స్కూలు కాంపౌండ్ వాల్‌కు, మాటూరుపేటలో పిహెచ్‌సీ, అంగన్‌వాడీ సెంటర్‌లకు కాంపౌండ్ వాల్‌కు, అశ్వారావుపేటలో రైతుల కోసం కల్వర్టు నిర్మాణానికి నిధులు ఇచ్చామన్నారు. రఘునాథపాలెం మండలం జీకే బంజర గ్రామ పంచాయతీ భవనం , దుబ్బతండలో ఎంపిపిఎస్ స్కూలు కాంపౌండ్ వాల్‌కు, చింతగుర్తి హెల్త్ సబ్ సెంటర్‌కు నిధులు మంజూరు చేశామన్నారు. ఖమ్మం ఖిల్లా ఏరియాలో సీసీ రోడ్లు, కల్వర్టుల నిర్మాణానికి రూ.28 లక్షలు కేటాయించామన్నారు. తల్లాడ మండలం రామానుజవరంలో ఓపెన్ జిమ్, చిల్డ్రన్ పార్క్ కోసం రూ. 10 లక్షలు మంజూరు చేశామని నామ వివరించారు. సింగరేణి మండలం గాదెపాడు, రఘునాథపాలెం మండలం రేగుల చెలక, బోనకల్ మండలం రావినూతల, ఎర్రుపాలెం మండలం నర్సింహాపురం గ్రామాల్లో కరెంట్‌పోల్స్, కొత్త లైన్ల ఏర్పాటు కోసం రూ. 15 లక్షలు మంజూరు చేసినట్లు నామ వెల్లడి%శీ%చారు. మధిర మండలం ఆత్కూరు, సిరిపురం, మాటూరుపేట, కూసుమంచి మండలం లోక్యతండా,కొత్తతండా, మంగళితండా, పోచారం, గంగబండతండా, లింగారం తండా, పెరికశింగారం, జుజ్జూలరావుపేట, ఎర్రగడ్డతండా, కంసాలి తండా, వైరా మండలం గొల్లపూడి, పాలడుగు, దాచాపురం, ఖానాపురం, రెబ్బవరం, తాటిపూడి, నేలకొండపల్లి మండలం చెర్వుమాదారం, కోరట్లగూడెం గ్రామాలకు ఎంపీ నిధులు మంజూరు చేశామన్నారు. అలాగే బోనకల్ మండలం ముష్టికుంట్ల, బ్రాహ్మణపల్లి, రావినూతల, మోటమర్రి, ఆళ్లపాడు, చొప్పకట్లపాలెం, లక్ష్మీపురం , ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం , గంధసిరి, బాణాపురం, వేంసూరు మండలం కంద్రుగట్లమల్లెల, కల్లూరు మండలం యజ్ఞ నారాయణపురం, చింతకాని మండలం ప్రొద్దుటూరు, లచ్చగూడెం, బస్వాపురం, తిమ్మినేనిపాలెం, రఘు నాథపాలెం మండలం జీకే బంజర, రఘునాథపాలెం, చింతగుర్తి, రేగుల చెలక, ఖమ్మం రూరల్ మండలం కొండాపురం, ముత్తగూడెం, ఎంవీపాలెం, సింగరేణి మండలం దుబ్బతండ, గాదెపాడు, ఎర్రుపాలెం మండలం ఇనగాలి, నర్సింహాపురం, తల్లాడ మండలం మల్లారం, నారాయణపురం, రామానుజవరం, ఖమ్మం కార్పొరేషన్‌లో 14,3,34,,38 డివిజన్లకు తాజాగా ఎంపీ నిధులు కేటాయించినట్లు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.ఈ పనులకు త్వరలోనే శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందని ఎంపీ నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

## ఈటల రాజేందర్ ను సన్మానించిన బీజేపీ నాయకులు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరంన్యూస్ ), మార్చి 1:**
బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజయ సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం మండల కేం ద్రానికి విచ్చేసిన మాజీ మంత్రి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందరన్ను బీజేపీ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి వల్లా ఉపేందర్, బీజేపి మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్, మంద వెంకటేషం యాదవ్, మప్పిడి అనిల్, వల్లాల శ్రీనివాస్, చందర్ నాయక్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం మిర్చి మార్కెట్లో ధరలు తగ్గుదల పై చర్య తీసుకోవాలి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



**ఖమ్మం/ వైరా మార్చి 1 (అక్షరంన్యూస్)**
వైరా: ఖమ్మం మిర్చి మార్కెట్లో ధరలు తగ్గుదల పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.శుక్రవారం ఖమ్మం మిర్చి మార్కెట్లో జెండా పాట తక్కువ ఉండటమే కాకుండా జెండా పాట ధరకు కొనుగోలు కు మధ్య ఐదు,ఆరు వేల రూపాయలు వ్యత్యాసం ఉంది అని , రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని జిల్లా కలెక్టర్, వ్యవసాయ మంత్రి మార్కెట్ సందర్శించి అధికారులు, వ్యాపారులకు సూచనలు చేసిన పరిస్థితుల్లో మార్పు రావడం లేదని మార్కెట్లో ధరలు తగ్గుదల కు కారణమైన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని తెగుళ్ళు వలన తీవ్రంగా నష్టపోయిన రైతులను మరింతగా ధరలు తగ్గుదల చేసి నాశనం చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# పోలీస్ స్టేషన్ కి అనుబంధంగా నిర్మించిన స్టేషన్ గదులను ప్రారంభించిన జిల్లా ఎస్పీ...!

**నాంపెల్లి గుట్ట మీద కమ్యూనికేషన్ రిపిటర్ ఏర్పాటు.**
**వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ లో నూతనంగా నిర్మించిన గదులు,నాంపెల్లి గుట్ట మీద ఏర్పాటు చేసిన కమ్యూనికేషన్ రిపిటర్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చ్ - 01 (అక్షరం న్యూస్):**
పోలీస్ అధికారులు, సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండేందుకు, పరిపాలనా సౌలభ్యాన్ని పెంచుకునేందుకు వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ కి అనుబంధంగా నిర్మించిన గదులను మరియు మారుమూల ప్రాంతాలకు కమ్యూనికేషన్ సేవలు అందించడానికి నాంపెళ్ళి గుట్ట మీద ఏర్పాటు చేసిన రిపిటర్ ను ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి పోలీస్ అధికారులతో కలిసి ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.అనంతరం నాంపెల్లి గుట్ట మీద ఉన్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించన ఎస్పీ.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ లో పోలీస్ సేవలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండేందుకు మరియు పరిపాలనా సౌలభ్యాన్ని పెంచుకునేందుకు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ కి అనుబంధంగా నిర్మించిన స్టేషన్ గదులను ప్రారంభించడం జరిగిందని అన్నారు.అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ విధినిర్వహణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉంటూ ప్రజలతో స్నేహపూర్వకంగా క్రమశిక్షణతో ఉండాలని సూచించారు.పోలీస్ శాఖలో విప్లవాత్మకంగా మార్పులు రావడం జరిగిందని జిల్లాలో మారుమూల ప్రాంతాలకు పోలీస్ కమ్యూనికేషన్ సేవలు నిరంతరం అందించడానికి నాంపెల్లి గుట్ట మీద కమ్యూనికేషన్ రిపిటర్ ఏర్పాటు చేయడం జరిగింది, దినివలన పోలీస్ సిబ్బంది జిల్లాలో ఈ ప్రాంతంలో ఉన్న ఎలాంటి అవాంతరాలు లేకుండా కమ్యూనికేషన్ సెట్ ద్వారా ఎక్కడి నుండి ఆయన మాట్లాడవచ్చు అని జిల్లా ఎస్పీ అన్నారు.ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు కరుణాకర్, శ్రీనివాస్, కమ్యూనికేషన్ సి.ఐ శ్రీలత పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరు తులాలు బంగారు నగలు చోరీ.



**ఖమ్మం/ వైరా మార్చి 1 (అక్షరంన్యూస్)**
ఏన్కూరు: మండల పరిధిలోని ఇందిరా నగర్ కాలనీలో గల కట్ట నాగేశ్వరరావు ఇంట్లో గురువారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి ఆరు తులాల బంగారం దొంగిలించిన సంఘటన ఇది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగేశ్వరరావు ఇంట్లోకి గుర్తుతెలియని వ్యక్తులు వెళ్లి బీరువాలో ఉన్న రెండు తులాల గాజులు, నాలుగు తులాల విలువ చేసే నెక్లెస్ గొలుసును దొంగిలించినట్లు తెలిపారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ బాదావత్ రవి తన సిబ్బందితో కలిసి క్లూస్ టీం తో వెళ్లి విచారించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# కాలువలు ఇలా..!.. సాగు నీరు అందేది ఎలా?

**- తోటపల్లి రిజర్వాయర్ కాలువల దుస్థితి**
**- పట్టించుకోని గత పాలకులు..**





**కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 01 (అక్షరం న్యూస్)**
దశాబ్దాల కాలంగా ఎడారులుగా మారిన భూములకు సాగునీరు అందించిసస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో, కోట్లాది రూపాయల వెచ్చించి నిర్మాణం చేపట్టిన తోటపల్లి సాగునీటి రిజర్వాయర్ గత ప్రభుత్వం గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రిజర్వాయర్ కు శాపంగా మారింది. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో కాలువలు గత పాలకుల నిర్లక్ష్యం..అధికారుల అలసత్వం రైతులకు శాపంగా మారింది.రిజర్వాయర్ నుంచి భూములకు సాగునీరు అందించే పంట కాలువలో పరిస్థితి మరి దారుణంగా మారింది. కాల్వల నామరూపాలు కోల్పోయాయి.ఇవి పంట కాలువల అన్న దుస్థితి నెలకొంది.సాగునీరు అందించడానికి కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ రిజర్వాయర్ కు గత పాలకులు, అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. రిజర్వాయర్ లో నీళ్లు ఉన్నప్పటికీ పంట కాలువలు ద్వారా నీరు అందడం గగనమైంది.దశాబ్దాల కాలంగా ఈ కాలువలు బాగుకు నోచుకోకపోవడంతో అన్నదాతల బతుకులు ఎడారిగా మారిపోయాయి.గత పది సంవత్సరాలు ప్రభుత్వంలో పాలకులుగా పని చేసినవారు ఎటువంటి కాలువల నిర్మాణం చేపట్టక రైతు శ్రేయస్సు మర్చిపోవడంతో, ప్రస్తుతం రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది.కొంతమంది ఆర్థికంగా ఉన్న రైతులు బోర్లు వేసుకుని పంటలు పండించుకుంటుండగా మరి కొంతమంది వర్షా ఆధారంగా పంటలు పండించుకుంటూ జీవనం వెళ్లదీస్తున్నారు. మల్లాపూర్ గ్రామంలో కాలువల పరిస్థితి అగమ్య గోచారంగ మారింది చెరువుల్లోకి సరైన కాలువలు లేక చెరువులు ఎండిపోయాయి యాసంగి పంటలను కాపాడుకునేందుకు రైతులు తీవ్ర కష్టాలు పడుతున్నారు.మార్చి నెలలోనే పరిస్థితి ఇలా ఉంటే ఏప్రిల్ నెలలో పంటలు కాపాడుకోవడం కష్టమేనని అని పేర్కొంటున్నారు.కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కొలువు తీరడంతో సాగునీటికి మోక్షం
లభిస్తుందేమోనని రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి డా.సత్యనారాయణ దృష్టి పెట్టి గ్రామంలోని చెరువుల్లోకి కాలువల ద్వారా సాగునీరు తీసుకురావాలని రైతులు కోరుతున్నారు.

## వేసవిలో మంచినీటి సమస్య ఏర్పడకుండా చర్యలు చేపట్టాలి

**- మంచినీటి ట్యాంకులను ప్రతినెలా 1,11,21 తేదీలలో విధిగా శుభ్రం చేయాలి**
**- కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా**



**భద్రాద్రి కొత్తగూడెం/కొత్తగూడెం/మార్చి 01/అక్షరంన్యూస్ :**
వేసవిలో మంచినీటి సమస్య ఏర్పడకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐ డి ఓ సి మినీ సమావేశ మందిరంలో జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీఓల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
మంచినీరు సరఫరా, మున్సిపాలిటీలు పంచాయతీల పరిధిలోని గ్రామ ప్రజలకు నీటి కొరత రాకుండా ముందస్తు ప్రణాళికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవిలో జిల్లాలో ఎలాంటి నీటి ఎద్దడి రాకుండా అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు మోటార్ రిపేర్లు, హ్యాండ్ పంప్ రిపేర్ చేయించి సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. గ్రామపంచాయతీలలో నీటి పరిశుభ్రత, నీటి సరఫరాపై సెక్రటరీలు, స్పెషల్ ఆఫీసర్లు రోజువారి సమీక్ష జరుపుకోవాలని అన్నారు. రాబోయే ఎండలో కాలం తీవ్రంగా ఎండలు ఉండే అవకాశం ఉన్నందున భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టనున్నందున అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. గత మూడు సంవత్సరాలలో తీవ్ర నీటి ఎద్దడి వున్న గ్రామాలను గుర్తించి వాటి నివారణకు యాక్షన్ ప్లాన్స్ సిద్ధం చేయాలన్నారు. నీటి ఎద్దడి గల ప్రాంతాలలో అవసరమైతే వ్యవసాయ బోర్లను అద్దె ప్రాతిపదికన వినియోగించుకోవాలన్నారు. మున్సిపాలిటీలలో, గ్రామపంచాయతీలలో గల మంచినీటి ట్యాంకులను ప్రతినెలా 1,11,21 తేదీలలో విధిగా శుభ్రం చేయాలన్నారు. పారిశుధ్యం పై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, పార్కులు, ప్రభుత్వ కార్యాలయాలు, పరిశుభ్రంగా ఉంచాలని ఇది నిరంతర ప్రక్రియ అని ప్రతి శుక్రవారం డ్రై డేగా పరిశుద్ధతపై దృష్టి సారించి మున్సిపాలిటీలు, గ్రామాలు శుభపరచుకోవాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలనుసారం జిల్లాలోని ప్రతి గ్రామానికి మంచినీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి విద్యాచందన, జెడ్పిసిఓ ప్రసూన రాణి, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిర, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగుట్టలో మొక్కులు చెల్లించుకున్న ఆది...!

**సాదుల్ల బాబా దర్గాలో మొక్కు చెల్లింపు.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చ్ - 01(అక్షరం న్యూస్):**
శాసన సభ ఎన్నికల్లో వేములవాడ నియోజక వర్గం ఎమ్మెల్యే గా ఆది శ్రీనివాస్ గెలుపొందాలని కోనరావు పేట మండలం బావుసాయి పేట ఎంపీటీసీ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాషా లు నిజామాబాద్ జిల్లా వర్ని మండలం పెద్దగుట్ట సయ్యద్ షాదుల్లా బాబా దర్గా కు మొక్కుకున్నారు. ఆది శ్రీనివాస్ అఖండ విజయం సాధించడంతో యాస్మిన్ ఫిరోజ్ పాషాలు బావుసయిపేట గ్రామం నుండి పెద్దగుట్ట వరకు పాదయాత్ర నిర్వహించారు.గురువారం పాద యాత్ర సాదుల్లా బాబా క్షేత్రానికి చేరుకున్నారు. శుక్రవారం రోజున మొక్కు చెల్లించే కార్యక్రమంలో భాగంగా వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా సాదుల్లా బాబాకు చాదర్ సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పెద్దగుట్ట లో ప్రాంతంలో సహపంక్తి భోజనాలు చేశారు.కార్యక్రమం లో జగన్మోహన్ రెడ్డి , చింతపంటి రామస్వామి, ప్రభాకర్, పులి సత్యం ,అబ్దుల్ రషీద్, కనికరపు రాకేష్ ,దేవరాజు,వేములవాడ, కొనరో పేట, చందుర్తి ,మండలాల కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సీతారాములు పార్థివ దేహాన్నిసందర్శించి, నివాళు లర్పించిన..జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్



**ఖమ్మం /తల్లాడ మార్చి 1 (అక్షరంన్యూస్)**
కొనిజర్ల మండలం పెద్దమునగాల గ్రామానికి చెందిన దాసరి సీతారాములు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, పెద్ద మునగాల మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్ వారి నివాసానికి వెళ్లి సీతారాములు పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. శ్రీనివాస్, ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆయన కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీనిచ్చి ఆధైర్య పడవద్దని మనోధైర్యాన్ని నింపి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో తలారి పాపయ్య, ముల్లగిరి రత్తయ్య, దాసరి పెద్ద వెంకయ్య, లింగాల భాస్కర్, సామేలు, రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

## సురంపల్లి రామారావు ని పరామర్శించిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ..

**ఖమ్మం/ వైరా మార్చి 1 (అక్షరంన్యూస్)**
కాంగ్రెస్ పార్టీ నాయకులు కొణిజర్ల మాజీ సర్పంచ్ సురంపల్లి రామారావు పై కత్తితో దాడి జరిగింది ఆ దాడిలో సురంపల్లి రామారావు తీవ్ర గాయాలు కావడంతో ఖమ్మం లోని కిమ్స్ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స అందిస్తున్నారు. శుక్రవారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్
సూరంపల్లి రామారావు ను పరామర్శించి డాక్టర్ ని ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు.
వారితో పాటు వైరా నియోజకవర్గం పీసీసీ సభ్యులు కొణిజర్ల మండలం కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణ రావు, కొణిజర్ల ఎంపీపీ గొసు మధు, ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీను, చెరుకూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక

- అభినందించిన బిఎస్ తండ గ్రామస్తులు



ఖమ్మం/ వైరా మార్చి 1 (అక్షరంన్యూస్)

ఏన్కూరు:మండల పరిధిలోని భగవాన్ నాయక్ తండ గ్రామానికి చెందిన బానోతు సీతారాములు, స్వాతి దంపతుల కుమార్తె స్పందన ఒకేసారి మూడు ప్రభుత్వ ఎంపిక అయింది. ప్రస్తుతం నిరుద్యోగులకు ఈ పోటీ ప్రపంచంలో ఉద్యోగం సాధించాలంటే అత్యంత ప్రతిభ ఉంటే తప్ప ఉద్యోగాలు రాని పరిస్థితి ఒక్క ప్రభుత్వ ఉద్యోగం సాధించాలంటేనే నెలలు,సంవత్సరాల తరబడి సుఖ సంతోషాలను పక్కనపెట్టి కుటుంబాలకు దూరంగా ఉండి విద్యలో సాధన చేస్తే తప్ప ఉద్యోగాలు రావడం లేదు. అలాంటి క్లిష్ట పరిస్థితులను సైతం అధిగమించి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అంటే ఆషామాషీ కాదు.భగవాన్ నాయక్ తండాలో నిరుపేద కుటుంబానికి చెందిన స్పందన ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచింది. వివరాల్లోకి వెళితే స్పందన ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు ఏన్కూర్ లోని ఉషోదయ ఉన్నత పాఠశాలలో చదివింది. ఆ తర్వాత ఇంటర్ ఖమ్మంలోని కృష్ణవేణి కాలేజీ డిగ్రీ ఖమ్మంలోని ప్రియదర్శిని కళాశాల అనంతరం పీజీ ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్, ఈ ఏడాది పిహెచ్డీకి సైతం ఉస్మానియాలోని ఎంపికైంది. ప్రస్తుతం చింతకాని గ్రామంలోని కస్తూర్బా పాఠశాలలో పిజిటి ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది. దీంతో ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పీజీటీ, జె ఎల్, డి ఎల్ పరీక్షల్లో అత్యంత ప్రతిభ కనబరిచి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఆ గ్రామంలోని యువతీ ,యువకులతో పాటు మండలంలోని నిరుద్యోగులు అందరికీ ఆదర్శంగా నిలిచింది. మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన స్పందనను ఉపాధ్యాయులు, గ్రామస్తులు, మండల ప్రజలు అభినందించారు.

## లెక్చరర్ ఉద్యోగం సాధించిన నిషితకు అభినందనలు...



ఖమ్మం/ తల్లాడ మార్చి 1 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామపంచాయతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ కార్యకర్త కృష్ణకుమారి కుమార్తె నిషిత గురుకుల అధ్యాపకుల నియామకపు ఫలితాల్లో లెక్చలర్ ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా ఆమెను మండల వైద్యాధికారి రత్న మనోహర్, ఆసుపత్రి వైద్య అధికారులు సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య, సిహెచ్ భాస్కర్ ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదేవిధంగా పలువురు ప్రజాప్రతినిధులు ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా వారికి ఆమె తనకు సహాయ సహకారాలు అందించిన తల్లిదండ్రులకు, ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి...

- రాఘవేంద్ర పాఠశాలలో ఘనంగా సైన్స్ ఫెయిర్.. ఆకట్టుకున్న పిల్లల ప్రాజెక్ట్ వర్క్స్

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-01(అక్షరం న్యూస్)

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని రాఘవేంద్ర పాఠశాల కరస్పాండెంట్ నరేష్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రం లోని రాఘవేంద్ర ఆంగ్ల మధ్యమా పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ ఫెయిర్ అట్టహాసంగా జరిగింది.జీవ, రసాయన , భౌతిక , గణిత శాస్త్ర ప్రయోగాలతో సైన్స్ ఫెయిర్ ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులు పలు రకాల ప్రాజెక్ట్ వర్క్లను సొంతంగా తయారు చేసిన ప్రదర్శనలో వాటి పనితీరును తోటి విద్యార్థులకు విచ్చేసిన అతిథులకు వివరించారు.పాఠశాల కరస్పాండెంట్ నరేష్ మాట్లాడుతూ.. పిల్లల మనో వికాసానికి సైన్స్ ఫెయిర్లు ఎంతగానో దోహదం చేస్తాయని తెలిపారు.ఫిబ్రవరి 28, 1928న ప్రఖ్యాత భారత భౌతిక శాస్త్ర నిపుణుడు సర్ సీవీ రామన్ 'రామన్ ఎఫెక్ట్' కనుగొన్న సందర్భంగా భారత ప్రభుత్వం ప్రతి ఏటా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ డేగా జరుపుకుంటారని తెలిపారు. విద్యార్థులంతా సీవీ రామన్‌ను ఆదర్శంగా తీసుకుని నూతన సైన్స్ రంగంలో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని సూచించారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు సెన్స్ ఫేర్ దోహదపడుతుందన్నారు. సైన్స్ ఫెయిర్‌లో భాగంగా విద్యార్థులు చంద్రయాన్-3, నర్వ్స్ సిస్టమ్, రెస్పిరేటరీ సిస్టమ్, విండ్ మిల్, వాటర్ క్యూరిఫికేషన్, డయాలసిస్, హార్ట్ వర్కింగ్ సిస్టమ్ లాంటి ప్రాజెక్ట్ వర్క్స్ చేసి, వాటి పనితీరును వివరిస్తూ.. అందరిచేత ప్రశంసలు పొందారు. ఈ కార్యక్రమంలో,కరెస్పాండంట్ :నరేష్ ప్రధానోపాధ్యాయులు:మంజుల డైరెక్టర్స్ పద్మ,అపర్ణ భాను,ప్రసాద్,రిజ్వానా,లత,సంధ్య విద్యార్థినీ విద్యార్థుల తో పాటు విద్యార్థుల, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ముస్తాబాద్‌లో మైసమ్మ ఆలయ వార్షికోత్సవం



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్ /మార్చి-01(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండల కేంద్రంలోని పులిచెరుకుంట మైసమ్మ దేవాలయం వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం వేద పండితుల ఆధ్వర్యంలో గురుపార్థన, శాంతి పాఠం ,గణపతి పూజ పుణ్యావచనం అంకురారోహణం విశేష ద్రవ్యముల చే అమ్మవారికి అభిషేకం, అలంకరణ, స్థాపిత దేవత పూజలు, హోమములు చండీ హోమంలు, కుంకుమార్చన, సాంస్కృతిక కార్యక్రమాలు, అమ్మవారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు నేతలు నాయకులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అనంతరం వచ్చినటువంటి భక్తులకు అందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పండితులు ఇవ్వట్లేదు అందరూ గ్రామము సుభిక్షంగా పాడిపంట పిల్లాపాపలతో కలకాలం వర్ధిల్లాలని అమ్మవారి యొక్క ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా ఈ కైంకర్యాలు కొనసాగుతున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో.వివిధ పార్టీల నాయకులు,ప్రజా ప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మేమేవరము హెచ్ఎం సరోజినిని అడ్డుకోలేదు..

- ఉద్దేశపూర్వకంగానే తల్లిదండ్రుల పేరు వాడారు.
- 17 ఏళ్లుగా అంకితభావం, సేవాగుణంతో పనిచేశారు..
- అన్నారుగూడెం స్కూల్లో హెచ్ఎంను అడ్డగింతపై విద్యార్థుల తల్లిదండ్రులు..



ఖమ్మం/ తల్లాడ మార్చి 1 (అక్షరంన్యూస్)

మేమేవరము హెచ్ఎం సరోజినీని అడ్డుకోలేదు.. ఉద్దేశ పూర్వకంగానే మా పేరు వాడారు.. మరలా ఇటువంటి ఘటనలు పునరావృతమై గ్రామానికి చెడ్డ పేరు తెచ్చి తల్లిదండ్రుల పేరు చెబితే ఊరుకోమని అన్నారుగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు అన్నారు.



గత మూడు రోజుల క్రితం పది నిమిషాలు ఆలస్యంగా వచ్చిన హెచ్ఎం సరోజినీని బిజెపి తల్లాడ మండల అధ్యక్షులు ఆపతి వెంకటి రామారావు గేటు ముందు గంటసేపు అడ్డుకున్న ఘటనపై శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్లో ఖండించారు. గత 17 సంవత్సరాలుగా ఈ స్కూల్లో ఆమె విధులు నిర్వహిస్తున్నారని, ఎప్పుడు ఎటువంటి మచ్చ కూడా లేదన్నారు. పాఠశాలను తీర్చిదిద్దటంలో ముందు ఉండటంతో పాటు జిల్లాలో ఈ పాఠశాలకు మంచి పేరు, ప్రఖ్యాతలతో పాటు అనేక అవార్డులు వచ్చిన సందర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు. నేను సెలవు పెట్టడానికి వచ్చానని, విద్యార్థుల



అటెండెన్స్ ట్యాబ్ తన దగ్గర ఉందని, అది ఇవ్వడానికి మాత్రమే వచ్చానని తెలిపారని చెబుతున్నప్పటికీ ఆయన వినిపించుకోలేదన్నారు. వాటిని పట్టించుకోకుండా ఆయన గేటు లోపలికి వెళ్ళనివ్వకుండా, బయటికి వెళ్లకుండా నియంతలాగా గంటసేపు అలా గేటు ముందు ఉంచటం సరైనది కాదన్నారు. విద్యార్థుల భవిష్యత్ కు బాటలు వేసే ఉపాధ్యాయులపై ఇలా చేయడం సరైనది కాదన్నారు. తన రాజకీయలబ్దికోసం గేటువద్ద దళిత ఉపాధ్యాయురాలుని గంటసేపు ఆపి ఇలా చేయటం బాధాకరమన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆపారని చెబుతున్న ఆయనా.. అక్కడ ఒక్క విద్యార్థి తల్లిదండ్రులు కూడా లేరన్నారు. ఎవరన్నా ఉన్నారని నిరూపిస్తే తాము దేనికైనా సిద్ధమేనని తల్లిదండ్రులు ప్రకటించారు. స్కూల్లో విద్యార్థులకు లయన్స్ క్లబ్ ద్వారా హెచ్ఎం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని, ఆమెపై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోమని విద్యార్థుల తల్లిదండ్రులు గట్టిగా హెచ్చరించారు.

### నా దృష్టికి ఎప్పుడూ రాలేదు..

స్కూల్ హెచ్ఎం సరోజిని ఆలస్యంగా వస్తుందని తన దృష్టికి ఎప్పుడు రాలేదని మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత అన్నారు. తాను గత ఐదేళ్లుగా పాఠశాలను సందర్శిస్తూనే ఉన్నానని, ఎప్పుడు ఇటువంటి ఘటనలు ఎదుర్కోలేదన్నారు. ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి లేకపోతే మండలాధికారులు, జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లాలి కానీ మహిళా ఉపాధ్యాయురాలు గంటపై అడ్డగించటం సరైనది కాదన్నారు.

మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత..

### సెలవు పెట్టేందుకే స్కూలుకు వచ్చా..

తాను ఆరోజు సెలవు పెట్టేందుకే ఆలస్యంగా వచ్చానని హెచ్ఎం సరోజిని తెలిపారు. తన దగ్గర అటెండెన్స్ ట్యాబ్ ఉండటంవల్ల అది ఇవ్వడానికి స్కూలుకు వచ్చానన్నారు. గేటు దగ్గరకు వచ్చేసరికి ఆయన అక్కడ ఉండి స్కూల్ లోకి వెళ్ళనివ్వకుండా, బయటకు వెళ్లనివ్వకుండా గంటకు పైగా నిలబెట్టారని తెలిపారు. అన్నారుగూడెం గ్రామం నాకు కన్నతల్లి లాంటిదని కన్నీటి పర్యంతమయ్యారు. దళిత ఉపాధ్యాయురాలనే చులకన భావంతో అలా చేశారని, తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

హెచ్ఎం సరోజిని

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమా....?

- విధుల పట్ల నిర్లక్ష్యం ఎందుకు...
- పేద బిడ్డల దగ్గర పైసలు వసూలు చేస్తారా..
- అమినాపురం బీసీ బాలికల గురుకులం తీరుపై మానుకోట ఎమ్మెల్యే సీరియస్...
- ఇదే లాస్ట్ అండ్ ఫైనల్ వార్నింగ్
- ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్



మహబూబాబాద్/కేసముద్రం/మార్చి 1/అక్షరం న్యూస్:- విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నా రా..? పేద బిడ్డల ప్రాణాలపై ఇంత నిర్లక్ష్యం ఎందుకు..? విధులు సక్రమంగా చేయాలని ఉందా.. లేదా..? విద్యార్థుల నుంచి పైసలు వసూళు చేయడం ఏంటి.?, 50 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైతే.. మొద్దు నిద్ర పోతున్నారా..? అంటూ.. మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్ ప్రిన్సిపాల్ తీరుపై సీరియస్ అయ్యారు .పూర్తి వివరాల్లోకి వెళ్తే... కేసముద్రం మండలం అమినా పూరం గ్రామంలోని జ్యోతిరావు పూలే బీసీ బాలికల గురుకులంలో విద్యార్థులు శుక్రవారం నాడు అస్వస్థతకు గురైయ్యారు.గత కొన్ని రోజులుగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రిన్సిపాల్ పట్టించుకోవడం లేదు.సుమారు 50మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ వల్ల అస్వస్థతకు గురైతే.. ప్రిన్సిపాల్ ఇతర సిబ్బంది.. విషయం బయటికి రాకుండా జాగ్రత్త పడ్డారు.ఆకరికి ఈ విషయం ఎమ్మెల్యే మురళినాయక్ దృష్టికి వెళ్లింది.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే.. హుటాహుటినా కేసముద్రం మండలం లోని అమీనాపురం బీసీ బాలికల గురుకులాన్ని సందర్శించారు.అస్వస్థతకు గురైన విద్యార్థులతో ఆయన మాట్లాడారు.విద్యార్థుల కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం ఇస్తున్నారా లేదా అని అడిగారు. ఉపాధ్యాయుల తీరుపై ఆరా తీసారు.హాస్టల్ వసతి నిర్వహణను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా.. అనేక మంది విద్యార్థులు.. ఎమ్మెల్యే దృష్టికి వారి సమస్యలను తెలిపారు.హస్టల్ సౌకర్యం బాగోలేదని,హాస్టల్ నిర్వహణ కూడా సక్రమంగా లేదని ఎమ్మెల్యే కు చెప్పారు.ఇక గురుకులంలో విద్యార్థినీల నుంచి పైసలు వసూళు చేస్తున్నారని తెలిపారు.ఫుడ్ పాయిజన్ అయి.. సీరియస్ అయినా... కనీసం తల్లిందండ్రులకు తెలియజేసేందుకు వెసులు బాటు కల్పించడం లేదని ఎమ్మెల్యే మురళి నాయక్ ఎదుట మొరపెట్టుకున్నారు.గురుకులంలో పెట్టే భోజనం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఒకరోజు చేసిన వంటకాలను మరుసటి రోజు కూడా పెడుతున్నారని,చద్దన్నం భోజనానికి పెడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వారి ఆవేదనను దీర్ఘంగా విన్న ఎమ్మెల్యే... ప్రిన్సిపాల్.. ఇతర గురుకుల సిబ్బందిని మందలించారు.విద్యార్థుల ప్రాణాల పట్ల అంత నిర్లక్ష్యం ఎందుకని ప్రిన్సిపాల్ పై సీరియస్ అయ్యారు. పేద బిడ్డలు చదివే గురుకులంలో.. వారి ప్రాణాలు అంటే లెక్క లేదా అని నిలదీశారు. ఉద్యోగాలు సక్రమంగా చేయాలని ఉందా లేదా అని ప్రశ్నించారు. 50 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైతే.. కనీసం ఆసుపత్రికి తీసుకెళ్లరా.. అసలు మీరు మనుషులేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రాణాల మీదకు వచ్చినా.. ఓఆర్ఎస్ ఇచ్చి చేతులు దులుపుకుంటా రా అని నిలదీశారు.విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియ జేయాల్సిన బాధ్యత లేదా అని మండిపడ్డారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదన్నారు. మొద్దు నిద్ర వీడి.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.ఏ ఒక్క విద్యార్థికి ఇబ్బంది కలిగినా ఉపేక్షించేది లేదని ప్రిన్సిపాల్ ని హెచ్చరించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధతో ఉండాలని ఆదేశించారు.మరోసారి రిపీట్ అయితే.. ఉపేక్షించేది లేదని,ఇదే చిట్ట చివరి వార్నింగ్ అని ప్రిన్సిపాల్‌కి గట్టి హెచ్చరిక చేశారు.ఇక గురుకులంలో.. ప్రిన్సిపాల్,యాజమాన్యం తీరుపై సర్వత్ర విమర్శలు ఎదురవుతున్నాయి.విద్యార్థుల తల్లిదండ్రులు కూడా.. తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,బండారు వెంకన్న,దస్రు నాయక్,పోలె పాక నాగరాజు,తరాల వీరేష్ యాదవ్,ముదిగిరి సాంబయ్య,భూక్య శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు...

## ప్రయివేటు పనులకు ప్రభుత్వ వాహనం

### ఎంపిడిఓ ప్రత్యేక అధికారిగా ఉన్న గ్రామంలోనే ఇలా ఉంటే...?

బెజ్జంకి/సిద్దిపేట,మార్చి01(అక్షరం న్యూస్):-

ప్రయివేట్ పనులకు ప్రభుత్వ వాహనాన్ని వాడుతున్న ఘటన శుక్రవారం మండల పరిదిలోని తోటపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.మండల పరదిలోని తోటపల్లి గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేతుల



మీదుగా శంకుస్థాపన చేసిన అంబేద్కర్ యువజన సంఘం భవన నిర్మాణ కాంట్రాక్టును మండలంలోని ఓ ప్రయివేట్ గుత్తేదారు చేజిక్కించుకోగ ఇటీవల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.ఇదిలా ఉండగా నిర్మాణం చేసిన పనులకు శుక్రవారం గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులకు కేటాయించిన ట్రాక్టర్,వాటర్ ట్యాంకర్ ను స్వయంగా గ్రామ పంచాయతీ సిబ్బంది దగ్గరుండి మరీ పనులు చేయడం విడ్డూరంగా ఉంది.తోటపల్లి గ్రామ పంచాయతీకి ఎంపిడిఓ ప్రత్యేక అధికారిగా ఉండటం విశేషం.

## వంటశాల నిర్మాణానికి భూమి పూజ



బెజ్జంకి/సిద్దిపేట,మార్చి01(అక్షరం న్యూస్):- మండల కేంద్రంలోని ఎల్లంపల్లి మోడల్ స్కూల్ లో వంటశాల లేక విద్యార్థులకు వర్షాకాలం వంట చేయడం ఇబ్బందిగా ఉన్నదని ఫిబ్రవరి 28న సైన్స్ డేన మనకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణకు ప్రిన్సిపాల్ హారాజిత్ కౌర్ విజ్ఞప్తి చేయగా ఎంఎల్ఎ స్పందించి 5 లక్షల రూపాయలు విడుదల చేయగా శుక్రవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎంపిపి ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి. ప్రిన్సిపాల్ హారజిత్ కౌర్ తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా త్వరితగతిన స్పందించి నిధులు మంజూరు చేసిన మనకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేని పోచయ్య, ఉపసర్పంచ్ బండి వేణు,పట్టణ అధ్యక్షులు బండిపెల్లి రాజు, గుర్రాల బాల్ నర్సింహా రెడ్డి , జెల్ల ప్రభాకర్,ఇస్కిల్ల ఐలయ్య, బోనగం రాజేశం,ఐలేని మహేందర్ రెడ్డి, మహేందర్, ఎలిగే సతీష్,గుబిరే చెంద్రం,సంగెం రాజేందర్ పాలుగొన్నరు.

## త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

- ప్రజలకు అందుబాటులో వచ్చేందుకు చర్యలు చేపట్టారు...
- శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్ .



మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ మార్చి 01.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు త్వరితగతిన పూర్తిచేసి, ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో లబ్ధిదారుల ఎంపిక, కేటాయింపు కొరక ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్ కసందర్శించి సూచనలు చేశారు.వారి వెంట మున్సిపల్ చైర్మన్ డా. పాల్వాయి రాంమోహన్ రెడ్డి , కమిషనర్ నోముల రవీందర్ యాదవ్ , %ఐజు% ఉపేందర్, ఫ్లోర్ లీడర్లు చిట్యాల జనార్ధన్, అజయ్ సారధి , సూర్ణపు సోమయ్య , కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య, వార్డు కౌన్సిలర్లు ఎడ్ల వేణుమాధవ్, పోతురాజు రాజు , బోనగిరి గోపిరత్నం గంగాధర్, కోడి శ్రీనివాస్, %ూజు% సురేష్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిషోర్ , సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేష్, నాయకులు, అధికారులు, మార్కెట్ వ్యాపారులు తదితరులు ఉన్నారు.

## ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ సాధనే మాదిగ అమరవీరులకు నిజమైన నివాళి

**జేరిపోతుల సుధాకర్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి**



జనగామ జిల్లా/ రఘునాథ పల్లి/( అక్షరం న్యూస్) మార్చి1: మండల కేంద్రంలోనీ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట మాదిగ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు గంధమాల ఉదయ్ అధ్యక్షతన అమరవీరుల దినోత్సవం సందర్భంగా పూలమాలవేసి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించా రు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహజన సోషలిస్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించాలని మహాజననేత మందకృష్ణ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేస్తున్న మాట వాస్తవం అన్ని రాజకీయ పార్టీలు పాలకపక్షాలు ఒకవైపు వర్గీకరణకు అనుకూలం అంటూనే మరొకవైపు వర్గీకరణ సాధన కొరకు చొరవ చూపడంలో విఫలమైన మాట వాస్తవం,ఇలాంటి సందర్భంలో మాదిగ జాతి ఆవేదనను ఆక్రోసాన్ని ఈ సమాజానికి పాలక పక్షాలకు ప్రతిపక్షాలకు తెలియజేయడానికి మాదిగలు వారి ప్రాణాలను తృణప్రాయంగా వదిలిపెట్టి అమరవీరులైన మాట వాస్తవం అలాంటి అమరవీరులకు మాదిగలంతా ఏకతాటి మీదికి వచ్చి వర్గీకరణ సాధించి పెడితేనే వారికి నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళం అవుతామని ఈ సందర్భంగా తెలియజేశారు కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కడారి శ్రీకాంత్ , విక్రమ్, విజయ్, సతీష్, ప్రభాస్, సౌప్నవ్, దీక్షిత, అఖిల్ , నాగరాజు , సాయి వైభవ్ , అజయ్, మదన్ అరవింద్, అన్వేష్, వివేక్, భైరపాక నరసింహారావు,ఏల్లేష్, నాగేష్,నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో టీబిపై అవగాహన సదస్సు

- 2025 నాటికి భారతదేశాన్ని టీబి రహిత దేశంగా తీర్చిదిద్దాలి
- పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్




పెద్దపల్లి టౌన్ మార్చి 01 అక్షరం న్యూస్

మదర్ థెరిస్సా ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో కాలేజీలో టీబీ పై అవగాహన సదస్సును నిర్వహించాడం జరిగింది ముఖ్య అతిథులుగా డాక్టర్ ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశాన్ని 2025 కల్లా టిబి రహిత దేశంగా చేయాలన్న దృఢ సంకల్పముతో కేంద్ర ప్రభుత్వం సంకల్పించిన ప్రణాళికలో భాగంగా శుక్రవారం కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా మరియు టీబి అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ సంయుక్తంగా కళాశాలలో విద్యార్థులకు టీబి పై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో పిల్లలకి టీబి లక్షణాలను కావలసిన తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను పిల్లలకు వివరించడం జరిగింది టీబి అనేది నిర్మూలించగలిగిన వ్యాధి అని ఈ వ్యాధితో బాధపడుతున్న వారు దేనికి భయపడకూడదు అని తెలిపారు మన పరిసర ప్రాంతాలలో ఎవరికైనా వారము కంటే ఎక్కువగా దగ్గుతో బాధపడుతున్న తేమలతో దగ్గు వస్తున్న గాని జ్వరంతో బాధపడుతున్న కానీ బలహీనంగా ఉన్నా గానీ వారికి వారిని ప్రభుత్వ ఆసుపత్రికి పంపిస్తే ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధిని నిర్మూలించడానికి ఆరు నెలల మందులు వాడితే టీబి పూర్తిగా పోతుంది అని వివరించాడం జరుగుతుందని తెలిపారు కావున ప్రజలందరూ తమ పరిసర ప్రాంతాలలో ఎవరైనా వారము కంటే ఎక్కువగా దగ్గుతో బాధపడుతుంటే వారిని ప్రభుత్వ ఆసుపత్రికి పంపిస్తే ఉచితంగా పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు ఇస్తారని వివరించారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి డిఎంహెచ్వో డాక్టర్ ప్రమోద్ కుమార్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా చైర్మన్ కావేటి రాజగోపాల్ మరియు రెడ్ క్రాస్ సభ్యులు రమేష్ శ్రీనివాస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తొడుపునూరి శ్రీనివాస్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని అవగాహన కల్పించారు

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కొనసాగింపు....

- అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు.....
- రామగుండం సిపి ఎం శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి)



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ మార్చి1/అక్షరం న్యూస్:

సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తు న్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్.,(ఐజి) ఒక ప్రకటనలో తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది.మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం,అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శ్%చి%శ్%దని,మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ నిషేధాజ్ఞలు 01-01-2024 నుండి 01-02-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. ఐపీఎస్,188,హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

### డీజే,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు...

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడిగించామని సిపి తెలిపారు.ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు.చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా,శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు.వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ,ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-03-2024 నుండి 01-04-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. ఐపీఎస్ 188 హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

## డిఎస్సి నోటిఫికేషన్ వేయడం హర్షనీయం..

- సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదములు..
- జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్



ఖమ్మం /తల్లాడ మార్చి 1 (అక్షరంన్యూస్)

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 83 రోజులలోనే డిఎస్ సి నోటిఫికేషన్ ద్వారా 11062 పోస్ట్ లను భర్తీ చేయడం హర్షించదగిన విషయం అని కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ అన్నారు. నిజంగానే సీఎం రేవంత్ రెడ్డి పాలన ప్రజాపాలనకు, ప్రజాప్రభుత్వం నకు నిదర్శనమని అన్నారు. పదేళ్ళు పాలించి ఎన్నికల ముందు 5089 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ వేసి హడావిడి చేసిన అసమర్థ సీఎం కెసిఆర్ అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ సంక్రాతి పండగ ముందు గంగిరెద్దు లు వస్తున్నట్టు బీఆర్ఎస్, బీజేపీ లు వస్తున్నాయి కావున యావత్తు తెలంగాణ సమాజం ప్రజాప్రభుత్వం నకు, కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి అత్యధిక పార్లమెంట్ సీట్లను భారీ మెజార్టీతో గెలిపించవలసిన అవసరం ఉందన్నారు.

## ధరణి సమస్యలపై స్పెషల్ డ్రైవ్

**పెండింగ్ దరఖాస్తులను పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు**



హనుమకొండ/ భీమదేవర పల్లి/ మార్చి 01(అక్షరం న్యూస్):

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో భూమి సమస్యల పరిష్కారానికి ధరణి పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను గ్రామస్థాయిలో రెవెన్యూ అధికారులు పరిశీలిస్తున్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల ంలోని ధరణిలో రైతుల పెండింగ్ దరఖాస్తుల పరిశీలన మొదలైంది. ఈనెల 9 వరకు మండలంలో మూడు బృందాలుగా ఏర్పడిన రెవెన్యూ అధికారులు, సిబ్బంది గ్రామాలకు వెళ్లి దరఖాస్తులపై విచారణ నివేదికలు తయారు చేస్తారని తహసీల్దార్ ఆర్. ప్రవీణ్ కుమార్ తెలిపారు. తొలిరోజు తహసీల్దార్ కొత్తపల్లిలో 120 దరఖాస్తులు, డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్ గట్లనర్సింగాపూర్ లో 22, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహా మాణిక్యాపూర్ లో 22 దరఖాస్తులను పరిశీలించి విచారణ జరిపా రు. నిషేధిత భూములు, వారసత్వం వంటి 33 రకాల దరఖాస్తులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. నేడు ములుకనూరుతో పాటు మరో రెండు గ్రామాలలో పెండింగ్ దరఖాస్తుల విచారణ కొనసాగుతుందని వెల్లడించారు. ఇందులో సీనియర్ అసిస్టెంట్ చీమన్ నాయక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, సర్వేయర్ సురేందర్ ఉన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అర్కతల మాజీ సర్పంచ్ వడ్డే రాములు



వికారాబాద్, మార్చి01, (అక్షరం న్యూస్ )

చేవెళ్ల నియోజకవర్గం, నవాబుపేట మండల అభివృద్ధికి నా పూర్తి సహకారం ఉంటుందని చేవెళ్ల కాగ్రెస్ నాయకులు భీమ్ భరత్, నవాబుపేట మండల నాయకులకు తెలంగాణ అసంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హామీ ఇచ్చారు. శుక్రవారం భీమ్ భరత్ ఆధ్వర్యంలో నవాబుపేట మండలం, అర్కతల గ్రామం మాజీ సర్పంచ్ వడ్డే రాములు, ఇతర నాయకులు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అర్కతల గ్రామం మాజీ సర్పంచ్ వడ్డే రాములు గ్రామా అభివృద్ధికి మీ సహాయ సహకారాలు ఉండాలని కోరగా, అందుకు స్పీకర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు పోలీస్ మధుసూదన్ రెడ్డి, ఎంపిటిసి తలారి యాదయ్య, ఉప సర్పంచ్ సంగారెడ్డి, నాయకులు తలారి దేవయ్య, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎండి తండ్రి జ్ఞాపకార్థం కార్మికులు ఫ్రిడ్జ్ అందజేత

రామగిరి (పెద్దపల్లి జిల్లా) మే 01 అక్షరం న్యూస్:



సింగరేణి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, చైర్మన్ ఎన్ బలరాం నాయక్ తండ్రి ఎన్ హున్య నాయక్ జ్ఞాపకార్థం శుక్రవారం ఏఎల్పి గని కార్మికులు రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని కస్తూరిబా పాఠశాల విద్యార్థుల కు సింగరేణి సంస్థ చైర్మన్ చేతులమీదులుగా పండ్లు పాఠశాల యాజమాన్యానికి ఫ్రిడ్జ్ అందించడం జరిగింది..పాఠశాల ఏజమాన్యం ఏఎల్పి కార్మికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పా ఎన్ వి కే శ్రీనివాస్, ఈఎం డైరెక్టర్ సూర్యనారాయణ, ఏ ఎల్ పి జి ఎం వెంకటేశ్వర్లు, ఏఎల్పి పిఓ నాగేశ్వరరావు, కానీ కార్మికులు ఇంద్రసేనారెడ్డి,సంపత్ కారం,మెడగని వెంకటేష్,అడవుల సురేష్,కాసు అనిల్ కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..

## యూత్ కాంగ్రెస్ శివరామకృష్ణ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డికి పాలాభిషేకం



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా మార్చి 01 అక్షరం న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో 500 కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పథకాన్ని అమలు చేశారని హర్షం వ్యక్తం చేస్తూ కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు సొన్నాయి టెంకం శివరామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే విజయరామణరావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శివరామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వం మరో రెండు పథకాలైన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 కే గ్యాస్ సిలిండర్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని మహిళలకు ఇది వరం లాంటిదని మరియు ముఖ్యంగా నిరుద్యోగ సమస్య దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిందని అన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందని కాంగ్రెస్ పార్టీ పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. ఆయన వెంట పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు. సొన్నాయిటెంకం టెంకం. శివరామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి , యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి ఆషాడపు. సురేష్ ,నాయకులు గరిగంటి. ఐలయ్య, కొంతం. మధుకర్, బందెల. శ్రీనివాస్, గడ్డం. రాజేష్, కొంతం. శ్రీకాంత్, అపరాధపు. పవన్, అల్లం.వెంకటేష్, మరియు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సంఘం బలోపేతానికి గ్రామ కమిటీల నిర్మాణం

• గ్రామ కమిటీల నిర్మాణంపై కరపత్రం విడుదల



హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 01(అక్షరం న్యూస్):

అంబేద్కర్ సంఘం బలోపేతం కోసం గ్రామ కమిటీల నిర్మాణం చేపట్టినట్లు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం తెలిపారు. శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు అంబేద్కర్ చౌరస్తాలో గ్రామ కమిటీల నిర్మాణంపై కరపత్రం విడుదల చేసారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ మండలంలో రెండు యూనిట్లుగా విభజించి 22 గ్రామాల్లో సభ్యత్వాలు, కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 4 వరకు ప్రచారం, సభ్యత్వాలు 5 వ తేదీ నుండి మల్లారం గ్రామ కమిటీల నిర్మాణంతో మొదలై, 28న గట్లనర్సింగాపూర్ గ్రామ కమిటీ నియామకంతో పూర్తిచేస్తామన్నారు. తదనంతరం మండల కమిటీ నిర్మాణం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు ఎల్తూరి ప్రేమ్ రాజ్, బొల్లంపల్లి రాజు, కో కన్వీనర్లు కొమ్ముల రవీందర్, గడిపే అరుణ్, సిద్ధమల్ల వెంకటేష్, దాట్ల రాజు, దళిత నాయకులు మాట్ల వెంకటస్వామి, తాడూరి చిరంజీవి,మాడుగు ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# టాలెంట్ టెస్ట్‌లో గెలుపొందిన విద్యార్థికి అభినందన



హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 01(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని కూన రచన, స్థానిక ఎస్ ఆర్ టి జూనియర్ కళాశాల లో గురువారం జరిగిన టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతి గెలుపొందింది. టాలెంట్ టెస్ట్ లో రచన ప్రథమ స్థానం కైవసం చేసుకోవడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. ప్రభావతి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రచనను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ప్రభావతి మాట్లాడుతూ మూడు మండలాల స్థాయిలో, సుమారు 170 మంది విద్యార్థుల్లో నిర్వహించిన టాలెంట్ టెస్టులో తమ పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచినందుకు గర్వంగా ఉందన్నారు. ఇదే విధంగా పది పరీక్షల్లో సైతం ఉత్తమ ప్రతిభ కనబరచాలని విద్యార్థులను ప్రోత్సహించారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు రచనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి జవహర్, జ్యోతి, అనురాధ, సుకన్య, అరుణ, రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకం... జీరో కరెంట్ బిల్లులు ప్రారంభం



నల్గొండ/అడవిదేవులపల్లి/ మార్చి 1 /అక్షరం టౌన్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించుకున్న వినియోగదారులకు జీరో బిల్లులు ప్రారంభిస్తూ శుక్రవారం నాడు ఇవ్వడం జరిగింది అడవిదేవులపల్లి మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ లావూడి శీను నాయక్ వినియోదారులకు జీరో బిల్లులు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉండి గృహజ్యోతి పథకం రానివారు వారి యొక్క ప్రజాపాలన దరఖాస్తులో పొందుపరిచిన తెల్ల రేషన్ కార్డు మరియు ఆధార్ కార్డు, విద్యుత్ సర్వీస్ నెంబర్ వివరాలు ఎంపీడీవో ఆఫీసులో ఇచ్చి నమోదు చేయించుకుని తదుపరి ఎంపీడీవో ఆఫీస్ వారిచ్చిన రసీదును విద్యుత్ శాఖ అధికారులకు ఇచ్చి గృహ జ్యోతి పథకం పొందాలున్నారు ఈ కార్యక్రమంలో బండి నాగేశ్వరరావు, లైనమెన్ లావూడి చీను నాయక్ మరియు ఘాసిరాం, బండి శివ, నాగరాజు,జగదీష్ పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో కట్టుదిట్టంగా పబ్లిక్ పరీక్షల నిర్వహణ

• పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్ లు అనుమతించవద్దు...
• ప్రతి ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు..
• రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



భద్రాద్రి కొత్తగూడెం/కొత్తగూడెం/మార్చి1/అక్షరం న్యూస్

ఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణ, ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ లతో రివ్యూ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో కట్టుదిట్టంగా పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , డీజిపి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి ఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణ, ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయని, మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు, మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని దీనికోసం పకడ్బందీ ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎస్ ఆదేశించారు.

ఇంటర్, 10వ తరగతి పరీక్ష కేంద్రాల లోపలికి ఎవరు సెల్ ఫోన్ తీసుకుని వెళ్లడానికి వీలులేదని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కట్టుదిట్టంగా సజావుగా పరీక్షలు నిర్వహించాలని సీఎస్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా అవసరమైన రూట్లలో బస్సు సర్వీసులు నడపాలని, కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎక్కడ చిన్న పొరపాటు కూడా జరగకుండా సజావుగా పరీక్ష నిర్వహించాలని సీఎస్ సూచించారు.

ప్రతి ఒక్క అర్హుడికి ప్రభుత్వ గ్యారెంటీ పథకాలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రతి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో, అదే విధంగా మున్సిపాలిటీలో అవసరమైన మేర ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని సిఎస్ తెలిపారు .ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు కోసం అవసరమైన మేర డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని, ప్రతి ప్రజా పాలన సేవా కేంద్రంలో అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్ తదితర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని సిఎస్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాలకు ఎవరు సెల్ ఫోన్ తీసుకొని రావద్దని, ఈ అంశాన్ని మరోసారి స్పష్టం చేస్తూ ప్రతి పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్, 10వ తరగతి పరీక్షలు జిల్లాలో సమర్థవంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరగవద్దని తెలిపారు. ప్రభుత్వం మరో రెండు గ్యారెంటీ పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా పథకాలను అమలు చేస్తుందని, ఇందుకోసం లబ్ధిదారుల ఎంపికకు మార్గదర్శకాలు జారీ చేసిందని అన్నారు. తెల్ల రేషన్ కార్డు, ఆధార్ సంఖ్య, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ ప్రజా పాలన దరఖాస్తుల్లో సమర్పించిన వారందరికీ పథకాలు అమలు అవుతాయని, ఇప్పటి వరకు సదరు సమాచారం ప్రజాపాలన దరఖాస్తులలో సమర్పించని వారు ప్రజా పాలన సేవా కేంద్రాలలో తమ వివరాలు అప్డేట్ చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రతి ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్,డి ఆర్ డి ఏ పి డి విద్యా చందన, జడ్పీ సీఈఓ ప్రసూన రాణి, ఇంటర్మీడియట్ అధికారిని సులోచన, జిల్లా విద్యాశాఖ అధికారివెంకటేశ్వర చారి, ఎస్సీ ఎన్పీడీసీఎల్ రమేష్, మున్సిపల్ కమిషనర్ కొత్తగూడెం శేషాంజన్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల కోలాహలం మధ్య కదిలిన రథం





గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మార్చి01/అక్షరం న్యూస్:-

మండల పరిధిలో గద్వాల జిల్లా అయిజ పట్టణంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ తిక్క వీరస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. గురువారం రాత్రి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణం నుండి పెద్ద ఆంజనేయ స్వామి దేవాలయం వరకు రథోత్సవానికి పూల అలంకరణతో రథోత్సవం తేరు నిర్వహించారు. అడుగడుగునా మహిళలు నిండు బిందెలతో నీళ్లు పోసి స్వామికి ఘన స్వాగతం పలికారు. కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

అనంతరం బీస్వామి వారి చరిత్ర శ్రీ తిక్కవీరేశ్వర స్వామి పుట్టినది కనకవీడు గ్రామం నాగలదిన్నె మండలం ఎమ్మిగనూరు తాలూకా కర్నూల్ జిల్లా యందు జన్మించారు.స్వామి వారు ఎర్రకోట గ్రామంలో సుద్దులు తులసి రామ్ మూర్తి, మహా లింగ లింగప తాత దగ్గర శిష్యరికం స్వీకరించారు. అనంతరం వారి ఆదేశాల మేరకు అయిజ గ్రామం చేరుకున్నారు. గ్రామంలో వీది వీది తిక్క వాణి వలె తిరుగుతూ ఉండెను. ఊరి వ్యాపారులను ఏదైన వస్తువులు అడగకుండా అంగడి లో ఏదైన తీసుకుని పోయేవాడు వారు తిక్కవాడు అని తిట్టేవారు.కానీ ఆ వస్తువులు పిల్లల కు తిను పదార్థాలు గా మార్చి ఇచ్చే వాడు. కొన్ని రోజుల కు వ్యాపారులకు, గ్రామ ప్రజలకు పాములు మెడలో వేసుకుని తిరుగుతూ మహిమలు చూపారు. స్వామి వారి మహిమలకు ఆకర్షణ చెందిన పాగుంట లక్ష్మన స్వామి వారికి శిష్యుడి గా తిరుగుతూ



ఉండెను. గడిచిన కొన్ని రోజులకు నేను శివావైక్యము పొందుతున్నాను నీవు నా సమాధిని ని యొక్క వ్యవసాయ భూమి యందు చేయాలని కోరారు. స్వామి సిద్ది పొందిన కొన్ని రోజులకు గ్రామ ప్రజలకు మహిమలు చూపారు. శిష్యుడు పాగుంట లక్ష్మన్న కు మరియు గ్రామంలో పెద్ద మనుషులకు కలలో కనిపించి నాకూ గుడి కట్టి జాతర జరపాలని తెలిపారు. అయిజ గ్రామంలో పెద్దమనుష్యులు సమావేశంలో నిర్వహించి వారికి కలలో తెలిపిన విషయం గ్రామ ప్రజల సమావేశంలో తెలిపారు. అందరికీ ఒకే లాగా కల రావడం తో గ్రామ పెద్దలు, ప్రజలు స్వామి వారికి గుడి కట్టించారు.గుడి కట్టించిన తరువాత స్వామి వారు మరల కలలో కనిపించి గద్వాల రాజుల దగ్గర రథం ఉన్నది. కావున మీరు వెళ్లి రాజు ను రథం అడగవలసినది అని తెలిపారు. అనంతరం స్వామి వారి ఆదేశాల ప్రకారం గ్రామ పెద్దలు ప్రజలు గద్వాల రాణి, రాజు అడుగగా వారు సిద్దుల కు జాతర జరుపుటకు రథం ఇవ్వము అని తెలిపారు. కానీ ఆ రోజు రాత్రి రాణి కి రాజు కు కలలో కనపడి వారికి ఉపదేశం చేశారు. మరుసటి రోజు అయిజ గ్రామ పెద్దలను పిలిపించి రథం ను స్వామి వారికి ఇచ్చరని,ఆ రోజు నుంచి ఈ రోజు వరకు గ్రామ ప్రజలు శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర ) వైభవంగా నిర్వహిస్తారని ఆలయ వ్యవస్థాపక వంశీయుడు పాగుంట లక్ష్మి రెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో అయిజ మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న,జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి,అయిజ మండల సింగిల్ విండో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులుఆలయ వ్యవస్థాపకులు పాగుంట లక్ష్మి రెడ్డి,మహానంది రెడ్డి,వాగుగడ్డ విష్ణువర్ధన్ రెడ్డి, తెలుగు గోవిందు, తెలుగు కృష్ణ, తెలుగు పాపన్న,సతీష్ రెడ్డి, డాక్టర్ రామేశ్వర రెడ్డి, అయిజ పట్టణ పెద్దలు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్.జి-1 ఏరియాలో ఆశాజనకంగా బొగ్గు ఉత్పత్తి

**జీఎం చింతల శ్రీనివాస్**

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 1/అక్షరం న్యూస్:

రామగుండం ఏరియా-1జియం చింతల శ్రీనివాస్ ఉత్పత్తి,ఉత్పాదకత ఆర్.జి1 ఏరియాకు సంబందించిన ఫిబ్రవరి నెలలో జరిగిన ఉత్పత్తి ఉత్పాదకత వివరాలను పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జీఎం చింతల శ్రీనివాస్ తెలియజేస్తూ ఆర్.జి 1 ఏరియాలో ఫిబ్రవరి మాసంలో 3,36,400 బొగ్గు ఉత్పత్తి లక్ష్యంకు గాను 4,32,519 టన్నులతో 129 శాతం ఉత్పత్తి సాధించామని తెలిపారు.అదే విధంగా 2023-24 సంవత్సరంకు ఆర్.జి1ఏరియాకు 43,80,000 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేషించటం జరిగిందని జియం తెలిపారు.

సింగరేణి సంస్థ చైర్మేన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఐఆర్ఎస్ ఆదేశాల మేరకు నిరుద్యోగ యువతకు ఉపాది కల్పినలో భాగంగా తిలక్ నగర్ డౌన్ లో సింగరేణి స్కూల్ పాత భవనాన్ని ఆధునికరించి"స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్" ను త్వరలో ప్రారంభించుకోవటం జరుగుతుందని జిఎం తెలిపారు.తద్వారా గోదావరిఖని పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాది కల్పనకు చక్కటి అవకాశం అవుతుందని అన్నారు.ఇందుకు సంబందించి చైర్మేన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇటివలే రెండు సార్లు"స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్" నిర్మాణ ఏర్పాట్లను ప్రత్యేకంగా పరిశీలించారు.ఆర్.జి 1 ఏరియాలో ఇప్పటి వరకు1630 మంది ఉద్యోగులకు మెడికల్ ఇంవాలిడేషన్ అవగా 1406 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించటం జరిగిందని,అదే విధంగా 128 మందికి 25 లక్షల చొప్పున లంసమ్ అమౌంట్ తీసుకోవటం జరిగింది,13 మందికి ఎం.ఎం.సి ద్వారా నెలకు 26వేల చొప్పున ఇవ్వటం జరిగింది.ఇప్పటి వరకు ఆర్.జి-1 ఏరియాలో మొత్తం 1547 మందికి లబ్ది చేకూరటం జరిగిందని జియం తెలిపారు.సి.పి.ఆర్.ఏం.ఎస్ ద్వారా ఇప్పటి వరకు 5505 మందికి మెడికల్ కార్డ్ లను పదవి విరమణ పొందిన కార్మికులకు అందించటం జరిగిదని జీఎం తెలిపారు.వాటిలో 4582 మంది తమ కార్డులు రెన్యూవల్ చేసుకున్నారని,923 మంది ఇంకా రెన్యూవల్ చేయవలసి వుందని తెలిపారు.త్వరలోనే సింగరేణి కాలనిలకు శాశ్వత త్రాగు నిరు అందించుటలో భాగంగా ర్యాపిడ్ గ్రావిటి ఫిల్టర్ నిర్మాణం కోసం భుమి పూజా చేసుకోబుతున్నామని,తద్వారా సింగరేణి కాలనిలకు సురక్షిత త్రాగు నిరు అందుతుందని అన్నారు.రామగుండం ఏరియా 1 లో నూతనంగా నిర్మిస్తున్న 17 ఎమ్ ఎల్ డి మురుగు నీటి శుద్ధి ప్లాంట్ (సివేజ్ ట్రిట్ మెంట్ ప్లాంట్)త్వరలో అందుబాటులోకి రానున్నదని మురుగు నీటిని ఇట్టి ప్లాంట్ వలన వివిధ కాలనీల నుండి వచ్చే నీటిని శుద్ది చేసి వివిధ అవసరాలకు వినియోగించు కొనుటకు వీలుగా నీరు ఉపయోగ పడుతుందని,అధునిక సాంకేతికత పద్ధతి ద్వారా మురుగు నీటిని శుద్ది నీరుగా మార్చి వివిధ అవసరాలకు ఉపయోగకరంగా మార్చటం జరుగుతుందని జీఎం తెలిపారు.అన్ని గనులలో "మల్టి డిపార్ట్ మెంటల్"సమావేశం నిర్వహించు కోవటం జరిగిందని దిని ద్వారా మన సంస్థ,మన గని, మన బాధ్యతలను ప్రతి ఒక్క ఉద్యోగికి అర్థమయ్యే విధంగా ప్రొజెక్టర్ ద్వారా వివరించామని తెలిపారు.



బొగ్గు రవాణా పట్ల ప్రత్యేక శ్రద్ద వహిస్తున్నామని, అర్.జి.1 ఏరియాకు నిర్దేహించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాదించుటకు కలిసి కట్టుగా పని చేస్తున్నామని తెలిపారు.ఉద్యోగులు అందరూ రక్షణ తో విధులు నిర్వహించు విధంగా రక్షణ పట్ల అవగాహన కల్పించటం జరుగుతుందని జీఎం తెలిపారు.

# ఇకపై రోజుకు 2.35 లక్షల బొగ్గు ఉత్పత్తి రవాణా జరపాలి

- ఈ మాసాంతానికి వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 700 లక్షల టన్నులను అధిగమించాలి.
- అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో సంస్థ ఛైర్మన్ మరియు ఎండి ఎన్.బలరాం సమీక్ష.
- మూడేళ్ల తర్వాత ఏరియాల జీఎం లతో ప్రత్యక్ష సమావేశం

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 01/అక్షరం న్యూస్:

ఈ ఆర్థిక సంవత్సరంలో చివరి నెల అయిన మార్చిలో రోజుకు కనీసం 2.35 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, అదే పరిమాణంలో బొగ్గు రవాణా జరపాలని, తద్వారా ఈ మాసాంతానికి 700 లక్షల టన్నుల వార్షిక లక్ష్యాన్ని అధిగమించాలని సంస్థ చైర్మన్ మరియు ఎం డి ఎన్.బలరాం కోరారు.శుక్రవారం నాడు హైదరాబాద్ సింగరేణి భవన్లో ఆయన సంస్థ డైరెక్టర్లు,అన్ని ఏరియాల జనరల్ మేనేజర్ల తో ఉత్పత్తిపై ప్రత్యేక సమీక్షను నిర్వహించారు.కరోనా కారణంగా గత మూడేళ్లుగా కేవలం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహిస్తున్న ఈ సమీక్ష సమావేశాలను,ఈసారి కొత్త చైర్మన్ ఆధ్వర్యం లో ఏరియా జీఎం లను హైదరాబాద్ కు పిలిపించి ప్రత్యక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సమావేశంలో ఆయన ప్రతి ఏరియా జనరల్ మేనేజర్ తో సునిశిత సమీక్షను నిర్వహించారు.

ఆ ఏరియాలో లక్ష్యాల సాధనకు గల ఇబ్బందులను డైరెక్టర్ల సమక్షంలో చర్చించి తక్షణ పరిష్కార మార్గాలు సూచించారు.ఈ ఏడాదికి నిర్దేశించుకున్న 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని,రవాణాను సాధించడానికి ప్రతి ఏరియా జిఎం తన కింది అధికారుల తోను,ఓవర్ బర్డెన్ యజమానులతో సమీక్షిస్తూ,సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆర్థిక సంవత్సరంలో ఇది చివరి నెల అయినందువల్ల ప్రతిరోజు ప్రతి షిఫ్ట్ ఎంతో విలువైందని ఆయన పేర్కొన్నారు.తాను,సంస్థ డైరెక్టర్లు ఎప్పుడు అందుబాటులో ఉంటామని,బొగ్గు ఉత్పత్తి రవాణాకు సంబంధించి ఎటువంటి ఆటంకాలు, అవాంతరాలు లేకుండా సాఫీగా సాగేలా చూడాలని కోరారు. మొత్తం 12 ఏరియాల్లో మణుగూరు, కొత్తగూడెం, ఇల్లెందు,బెల్లంపల్లి ఏరియాలు లక్ష్యాలు అధిగమించి ముందుకు పోవడంపై ఆయన అభినందనలు తెలియజేస్తూ ఇతర ఏరియాలు కూడా తమ వంతు కృషి చేసి వార్షిక లక్ష్యాలు సాధించాలని పిలుపునిచ్చారు.



### గత యేడాదికన్నా భేష్!!!

గత ఏడాది ఇదే కాలంతో పోల్చి చూసినట్లయితే సింగరేణి సంస్థ చాలా మెరుగైనవృద్ధిని కనపరిచిందన్నారు.గత ఆర్థిక సంవత్సరం ఇదే సమయానికి 601 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయగా ఈ ఏడాది 4.3 శాతం వృద్ధితో ఫిబ్రవరి చివరి నాటికి 627 లక్షల టన్నుల ఉత్పత్తి చేశామని, అలాగే గత ఆర్థిక సంవత్సరం 600 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపగా ఈ ఆర్థిక సంవత్సరంలో 5 శాతం వృద్ధితో ఇప్పటివరకు 631 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిపామన్నారు.ఓవర్ బర్డెన్ తొలగింపులో గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలానికి 371 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించగా ఈ ఆర్థిక సంవత్సరం ఫిబ్రవరి చివరి నాటికి 2.7% వృద్ధితో 381 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించడం జరిగిందన్నారు.ఈ సమీక్ష సమావేశంలో సంస్థ డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్ మరియు పర్సనల్) ఎన్ వి కె శ్రీనివాస్, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) జి.వెంకటేశ్వర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (మార్కెటింగ్) జె ఆల్విన్ జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్) ఎం సురేష్ జనరల్ మేనేజర్ (సి పి పి) జె.సురేష్,జనరల్ మేనేజర్ (ఎన్విరాన్మెంట్ ) జేవియల్ గణపతి,జనరల్ మేనేజర్,(మార్కెటింగ్) దేవేందర్, జనరల్ మేనేజర్ (పి పి సాయిబాబా, జనరల్ మేనేజర్ (ఓసి మైన్స్) డివిఎస్ సూర్య నారాయణ రాజు,జనరల్ మేనేజర్ (సిహెచ్ పి స్) సిహెచ్ నవీన్ కుమార్ ఇంకా కార్పొరేట్ నుంచి వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నకిలీ భూ పత్రాలు సృష్టించి భూ కబ్జాలకు పాల్పడుతున్న వారి పై కేసు నమోదు...!

**వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి.**



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చ్ - 01 (అక్షరం న్యూస్):

నకిలీ భూ పత్రాలు సృష్టించి అమాయక ప్రజల వద్ద నుండి భూములను భూకబ్జాలకు పాల్పడుతూన్న సిరిసిల్ల పట్టణం అంబేద్కర్ నగర్ కు చెందిన సిరిగిరి రమేష్ అనే వ్యక్తిపై వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడు తూ.....వేములవాడ అర్బన్ మండలం పరిధిలోని తెట్టెకుంట %ప్ర/శీ% చంద్రగిరి గ్రామ పరిధియాలో గల సర్వ్ నే%శీ%.6 లో గల 126 చదరపు గజాల స్తలాన్ని భాదితుడు రేఖల బెంజిమేన్ తండ్రి పేరు మాథ్యూ గ్రామము కరీంనగర్ కు చెందిన ఆనే వ్యక్తి భూమి యెక్క నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించి స్తలాన్ని అక్రమించాలనే ఉద్దేశ్యంతో రేఖల బెంజిమెన్ ను బెదిరించి స్తలాన్ని ఆక్రమించాలని చూడగా భాదితుడు తేది 01.03.2024 రోజున వేములవాడ పట్టాన పోలీస్ వారిని ఆశ్రయించగా కేసు నమోదు చేసినట్లు వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు.సిరిసిల్ల పట్టణానికి చెందిన సిరిగిరి రమేష్ భాదితులు జిల్లాలో ఎవరున్నా జిల్లా పోలీస్ కార్యాలయంలో పిర్యాదు చేయాలని డిఎస్పీ తెలిపారు.జిల్లాలో భూ కబ్జాలు చేస్తూ, నకిలీ భూ పత్రాలు సృష్టించి బెదిరింపులకు పాల్పడే వారి సమాచారం వారి నేర ప్రవృత్తి ప్రజలు ధైర్యంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని డిఎస్పీ నాగేంద్ర చారి తెలిపారు.

## అక్రమ రవాణా సిద్ధంగా ఉన్న సుమారు 70 క్వింటాళ్ళ పిడిఎస్ రైస్ పట్టుకున్న టాస్క్ ఫోర్సు పోలీసులు..

**రెండు ట్రాలీ లు స్వాధీనం..**



గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ మార్చ్ 1/ అక్షరం న్యూస్

రామగుండము పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాసులు .ఐపీఎస్., (ఐజీ) ఆదేశాల మేరకు సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి చుట్టప్రక్కల ప్రాంతాల నుండి తక్కువ ధరలకు కొనుగోలు చేసి దేవుని పల్లి గ్రామంలో రెండు ట్రాలీ వాహనాలలో రవాణా కు సిద్ధంగా ఉంచారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్సు సిబ్బంది తో కలిసి తనిఖీ లు నిర్వహించగా అట్టి బియ్యం వారణాసి సమ్మయ్య వయస్సు సుమారు 30 సంవత్సరాలు, ఎస్సీ-బుడిగె జంగం %=/శీ% దేవునిపల్లి గ్రామం సుల్తానాబాద్ ని కి చెందినవి గా గుర్తించి సుమారు 70 క్వింటాళ్ల పిడిఎస రైస్ స్వాధీన పరుచుకోని రెండు టాటా జినాన్ ట్రాలీ వాహనాలు బి/నెం %ూ08ఖఱ 3845,ా23 ఔ% 7759, ట్రాలీ లను తదుపరి విచారణ సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ వారికీ అప్పగించడం జరిగింది అన్నారు.

## అయిజ జాతరలో ఆకట్టుకుంటున్న దుబ్బుడు గుండు,ఇసుక సంచి,సందే రాళ్ళ పోటీలు





గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మార్చి01/అక్షరం న్యూస్:- మండల పరిధిలో

జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ పట్టణ పరిధిలో శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజు అట్టహాసంగా ఇసుక సంచి,దుబ్బుడు గుండు సందేరాల పోటీలను ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వస్తాదులకు మాజీ గ్రంథాల చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి సమక్షంలో మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న చేతుల మీదుగా మొదటి రెండవ మూడవ బహుమతులు 1) మరియప్ప, శారధవల్లి, యాదగిరి జిల్లా కర్నూటక, 2) పరుష రాముడు, దేవదుర్గ, రాయచూర్ జిల్లా,3) సాభాన్న, దేవదుర్గ, రాయచూర్,బహుమతులు మొదటి బహుమతి 5000 రెండో బహుమతి 3000 మూడో బహుమతి 1000 రూపాయలు. సందేరాల పోటీలలో మొదటి రెండవ మూడవ బహుమతుల విజేతలు ఈ విధంగా ఉన్నారు. 1) ఉరుకుంద, మిట్టదొడి 100కేజీ 2) నిజాం, మల్లేబద్, రాయచూర్ 100 కేజీ 3) రాజు , మేదికొండ 95 కేజీ.అందజేశారు. విజేతలకు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు బహుమతులు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత సంవత్సరం కంటే కూడా ఈ సంవత్సరం జాతర ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయని భక్తాతలు అధిక సంఖ్యలో ప్రజలు వచ్చి వారి మొక్కులు తీర్చుకుంటూ సాంస్కృతిక కార్యక్రమాలను చూస్తూ ఆనందిస్తూ ఉత్సాహంగా ఉంటున్నారని అలాగే ప్రజలు కమిటీ సభ్యులకు పోలీసు వారికి సహకరించి ఎలాంటి ఆటంకాలు జరగకుండా ఇలాగే బ్రహ్మోత్సవాల కొనసాగింపుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐజ టిఆర్ఎస్ కార్యకర్తలు పోటీదారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## చలో ఆర్జీ1,జియం ఆఫీస్ ధర్నా విజయవంతం- సిఐటియు




గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి1/అక్షరం న్యూస్:

ఆర్ జి 1 జిఎం ఆఫీస్ ముందు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 4:00 గంటలకు పెద్ద ఎత్తున కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధానమైన స్థానిక సమస్యలపై ధర్నా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి,మెండే శ్రీనివాస్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి రామగుండం రీజన్లోని మూడు బ్రాంచీల కార్మికుల కాలనీలకు మురుగునీరు అందుతుందని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేసిన ఫలితంగా ఆరో ప్లాంట్లు సాంక్షన్ చేసి ఐదు మాత్రమే అందుబాటు లోకి తీసుకొచ్చారు.మిగతా 5 అందుబాటులోకి తీసుకురావాలనీ కోరడం జరిగింది.అలాగే మంచినీటి శుద్ధి కేంద్రం 20 కోట్లతో ఆరు నెలల క్రితం టెండర్ అవార్డు అయినప్పటికీ ఇప్పటివరకు ప్రారంభించలేదు తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేయడం జరిగిందినీ సిఎస్పి వన్ నుంచి బొగ్గు దుమ్ము విపరీతం గా కార్మికుల పనిచేస్తున్న వన్ అండ్ త్రీ 2.2 ఏ మైన్స్ అండర్ గ్రౌండ్ లోకి వెళుతుందని కార్మికుల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని డిమాండ్ చేయడం జరిగిందని, అలాగే హాస్పటల్ సౌకర్యం మెరుగుపరచాలని డ్యూటీలకు వెళుతున్న కార్మికుల రోడ్లు అద్వానమైన పరిస్థితిలో ఉన్నాయని రోడ్లు బాగు చేయాలని తదితర 11 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిఎం పర్సనల్ లక్ష్మీనారాయణ కి అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో బ్రాంచి ఉపాధ్యక్షులు ఆరేపెల్లి రాజమౌళి, అసరీ మహేష్, ఎస్కే గౌస్, శంకరన్న, వంగల రాములు, తిప్పారపు రాజు, దాసరి సురేష్, సాయి కృష్ణ నంది నారాయణ, అన్నం శ్రీనివాస్, మల్లేష్, సమ్మయ్య, సాగర్, బండారి సత్తి, తదితర 150 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేత్రదాతకు ఘనంగా నివాళులు..!

- నేత్రదానం చేసిన మృతుని కుటుంబానికి అభినందన పత్రం
- నేత్రదాత కుటుంబాన్ని అభినందించిన సదాశయ, లయన్స్ క్లబ్



గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ మార్చ 1/ అక్షరం న్యూస్‌బీ

గోదావరిఖని కళ్యాన్ నగర్ కు చెందిన చెన్నూరి రాయమల్లు (74) అనే ప్రముఖ గడియారం వ్యాపారి ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందగా, ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు మరో ఇద్దరికి చూపును ప్రసాదించడానికి నేత్రాలను దానం చేశారు. ఈ సందర్భంగా నేత్రాదాత సంస్మరణ సభను సదాశయ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కళ్యాణ్ నగర్ లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్రదాత రాయమల్లుకు నివాళులు అర్పించారు. అనంతరం నేత్రదాత కుమారుడు మురళికి అభినందన పత్రాన్ని సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు రాజమౌళి, రాష్ట్ర ప్రతినిధులు కే.ఎస్.వాసు, చంద్రశేఖర్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు రాజేందర్, తానిపర్తి గోపాలరావు అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నేత్రదాత కుటుంబాన్ని అభినందించారు. ప్రతి ఒక్కరూ అపోహాలు, మూఢనమ్మకాలు వీడి నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## భక్తుల సౌకర్యానికి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సురేష్ గౌడ్ కృషి



పెద్దపల్లి టౌన్ మార్చి 01 అక్షరం న్యూస్

పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో గల కొంతకాలంగా ఎల్లమ్మ గుడి ఆవరణలో వర్షాలు పడడంతో నీరు నిలిచి చెత్త ఏర్పడడం ద్వారా భక్తులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు దీనికొరకై స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావుకి పెద్దపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ మరియు గౌడ సంఘం నాయకులు వారికి విన్నవించుకోగా వెంటనే స్పందించి ఎల్లమ్మ గుడి ఆవరణలో శుక్రవారం రోజున మొరం పోయించి దానిని చదును చేయడం కొరకై మున్సిపల్ కమిషనర్ కి ఆదేశాలు ఇవ్వగా వెంటనే గుడి ఆవరణలో చదునుచేయడం జరిగింది దీనికి సహకరించిన ఎమ్మెల్యేకు పెద్దపల్లి గౌడ సంఘం తరఫున ప్రత్యేక తెలుపుతూ రాబోయే రోజుల్లో ఎల్లమ్మ గుడికి మరికొన్ని సాదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయాలని వారు విన్నవించుకున్నారు ఈ కార్యక్రమంలో 13 కౌన్సిలర్ సోనీ శ్రీకాంత్ గౌడ సంఘం నాయకులు గౌడ సంఘం అధ్యక్షులు కోట సమ్మయ్య గౌడ్ ఉపాధ్యక్షులు రేగుంట సురేష్ గౌడ్ సభ్యులు సుధాకర్ గౌడ్ మరియు వెంకటేశం గౌడ్ త్రినేష్ గౌడ్ రాజు గౌడ్ పలువురు పాల్గొన్నారు

## మాదిగ అమరవీరులకు ఘన నివాళులు

**మాదిగలను సామాజిక ఆర్థిక రాజకీయ అభివృద్ధి చెందడానికి మరో మార్గం లేదు....ఎమ్మార్పీఎస్ నాయకులు**



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మార్చి01/అక్షరం న్యూస్:-మండల పరిధిలోజోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీలో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహము ప్రాంగణంలో దండోరా శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు నాగరాజు మాదిగ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం ఈ సందర్భంగా పులికల్ ప్రభాకర్ మాట్లాడుతూ జాతి అస్తిత్వం కోసం, ఆత్మగౌరవం కోసం, హక్కుల కోసం తృణప్రాయంగా ప్రాణాలర్పించిన వీరులు ఎల్లప్పుడూ మాదిగ ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరగడం ద్వారా తప్ప మాదిగలను సామాజిక ఆర్థిక రాజకీయ అభివృద్ధి చెందడానికి మరో మార్గం లేదు. కనుక రాజీ లేకుండా పోరాటం చేస్తున్నామని అన్నారు. అయితే గత పాలకులు మోసం చేశారు. ఈ ప్రభుత్వాలైన మాదిగల యొక్క న్యాయమైన పోరాటం వర్గీకరణ కొరకు కట్టుబడి న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం నేత విజయభాస్కర్ రెడ్డి,దండోరా సీనియర్ నాయకులు ఆంజనేయులు మాదిగ,డాక్టర్ రాజు మాదిగ,కొత్తపల్లి ఏసన్న మాదిగ,చాగదొన తిమ్మన్న మాదిగ,బుడగ జంగాల జిల్లా అధ్యక్షులు మారెప్ప,బుడగ జంగం రాజు,వెంకటేష్, లాయర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ మాదిగ,అడ్వకేట్ కార్గిల్ మాదిగ,మాజీ టిడిపి నాయకులు అంజిబాబు, శాస్త్రి, ప్రసాద్ ఆనంద రాజు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 3న గురుకుల పాఠశాల 6, 7, 8వ తరగతి ప్రవేశ పరీక్ష

**- మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల జిల్లా కన్వీనర్ చెరుకు సుస్మిత**

**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -01 అక్షరం న్యూస్:** మార్చి 3న మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల 6, 7, 8వ తరగతుల నందు అడ్మిషన్ కొరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల జిల్లా కన్వీనర్ చెరుకు సుస్మిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 6, 7, 8వ తరగతుల బ్యాక్ లాగ్ సీట్లు ప్రవేశం కొరకు మార్చి 3న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశపరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ప్రవేశ పరీక్ష యొక్క హాల్ టికెట్స్ mjptbcwreis.telangana.gov.in అనే వెబ్ సైట్ నుండి విద్యార్థులు డౌన్లోడ్ చేసుకోవాలని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల జిల్లా కన్వీనర్ చెరుకు సుస్మిత ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అసిస్టెంట్ లేబర్ కమిషనర్ను వెంటనే ఎన్ టి పి సి కార్యాలయంలో నియమించాలి



**జ్యోతి నగర్ మార్చ్1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం ఎన్టిపిసి లోని సెంట్రల్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో ఏడాది గడుస్తున్న ఇంతవరకు అసిస్టెంట్ లేబర్ కమిషనర్ను నియమించలేదు. దీంతో ఈ ప్రాంతంలో ఉన్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై వినతి పత్రాలు ఇవ్వడానికి కార్మిక సంఘాల నాయకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏదైనా సమస్యపై లేఖలు గాని ఫిర్యాదులు గాని ఇవ్వాలంటే హైదరాబాద్ ఆర్ ఎల్ సి కార్యాలయానికి వెళ్లాల్సి వస్తుంది. అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ( సెంట్రల్) గారిని వేరే ప్రాంతానికి బదిలీ చేసి సంవత్సరకాలం గడుస్తుంది ఇప్పటివరకు మరొక అధికారిని నియమించకపోవడం శోషనీయమని పెద్దపల్లి జిల్లా కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఐఎఫ్టియు నాయకులు ఐ కృష్ణ చిలక శంకర్ అన్నారు. హైదరాబాదులోని అధికారికి ఛార్జ్ ఇవ్వడం వల్ల అతనికి రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు .. దీనితో రామగుండం పారిశ్రామిక ప్రాంత లో కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి జమాన్యాలపై ఫిర్యాదు చేయడానికి వివాదాల పరిష్కారానికి స్థానికంగా స్థానికంగా అధికారి లేకపోవడంతో రామగుండం పారిశ్రామిక ప్రాంతం, మంచిర్యాల, మందమర్రి బెల్లంపల్లి, ఇతర సెక్టార్లకార్మికులు కార్మిక సంఘాలు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది. హైదరాబాద్ వెళ్లి రావడం ఖర్చులతో కూడుకొని ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. దీనిపై రీజనల్ లేబర్ కమిషనర్ ని కలిసి వారి దృష్టికి ఈ సమస్య పరిష్కారం చేయా ల్సింది గా కలిసి విజ్ఞాపన పత్రము ఇవ్వడం జరిగింది. అని వారు తెలిపారు డిప్యూటీ లేబర్ కమిషనర్ కేంద్ర ప్రభుత్వం వెంటనే ఇక్కడ ఏ ఎల్ సి ని నియమించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారుద.

## సివిల్ సప్లైయిస్ హమాలీ కార్మికులకు రేట్లు పెంచాలి

**- రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్**




వరంగల్ జిల్లా /నర్సంపేట డివిజన్/ మార్చి 1 అక్షరం న్యూస్/ నర్సంపేట పట్టణంలో శుక్రవారం ఉదయం నర్సంపేట సివిల్ సప్లై గోదాము ప్రాంగణంలో కార్మికుల సమావేశం కొవ్వగట్టు నర్సింగం అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ పాల్గొని మాట్లాడుతూ హమాలీ కార్మికులకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి రేట్లు పెంచే ఆనవాయితీ గత కాలం నుండి కొనసాగుతున్నది కానీ డిసెంబర్ 31 2023 లో హమాలీ కార్మికులకు ఇచ్చే అగ్రిమెంటు అయిపోయినది అయినప్పటికీ రెండు నెలలు గడుస్తున్నా కూడా ప్రభుత్వం ఎటువంటే స్పందన లేదు ఇప్పటికైనా పాతరెట్లు పై ఈరోజు ఉన్నటువంటి అన్ని విధాలుగా ఆర్థిక వనరుల రేట్లు పెరుగుదలను బట్టి పరిస్థితులను అనుకూలంగా అమలు రేట్లు క్వింటానుకు 200 రూపాయలు ఇవ్వాలని గోదాముల పని చేసే ప్రతి కార్మికుడికి ఇన్సూరెన్స్ ఇప్పించాలని అర్హులైన హమాలి కార్మికులకి పెన్షన్ సౌకర్యం కల్పించాలని, కార్మికులకు జీతం పెంచి ఇవ్వాలని పిఎఫ్ ఇన్సూరెన్స్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాబట్టి మల్లయ్య గొర్రె కుమారస్వామి తిరుపతి స్వామి ఎప్పటి కుమార్ ఎం మహేందర్ ఆర్ సతీశ్ ఎం రవి బి ఐలయ్య బి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వెన్నంపల్లిలో విద్యార్థులకు ఐఏయువైఎస్ఎ ఆధ్వర్యంలో పెన్నులు జామెట్రీ బాక్సులు పంపిణీ



**కరీంనగర్/సైదాపూర్,మార్చి1(అక్షరం న్యూస్):** వెన్నంపల్లి పాఠశాల లో విద్యార్థులకు ఐఏయువైఎస్ఎ ఆధ్వర్యంలో పెన్నులు జామెట్రీ బాక్సులు శుక్రవారం పంపిణీ చేశారు. ఐఏయువైఎస్ఏ,ఇంటర్నేషనల్ ఓమౌజయ యునైటెడ్ యంగ్ స్టార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, కోర్ టీమ్ వారి సహకారంతో మండలంలోని వెన్నంపల్లి ప్రభుత్వ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, జామెట్రీ బాక్సులు, పెన్నులు, పంపిణీ చేసినట్లు ఆ సంస్థ ప్రతినిధులు గోస్కుల పవన్, మాట్ల జవహర్ చటర్జీ, చిట్టెంపెల్లి అఖిల్ తెలిపారు. సంస్థ వ్యవస్థాపకులు ఎస్పి మేస్త్రో (ఓ మౌజియ)ఆశయ స్ఫూర్తితో,విద్యార్థుల ప్రయోజనార్థం తమ వంతు సేవలు అందించడానికి ఈ సంస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలోసంస్థ వాలంటీర్లు నిఖిత,శ్రీలత,నదియా,గణేష్,అరుణ్,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## పరిపాలించే సమయంలో కానరాకపాయే లోటుపాటులు

**- ప్రతిపక్షంలోకి రాగానే కనిపించే చేసిన అవకతవకలు....**



**సూర్యాపేట/నేరేడుచర్ల/మార్చి 01(అక్షరం న్యూస్):** బిఆర్ఎస్ నాయకులు ప్రాజెక్టు డ్యామేజ్ ని వెంటనే రిపేరు చేయమంటూ ఒక మాటగా,ప్రజలకు నీటిని విడుదల చేసి ఆదుకోవాలని మరొక మాట అంటూ ప్రాజెక్టు నిర్మాణం లో లోపాలు లేవని కేసీఆర్ అండ్ కంపెనీ సమర్ధించుకోవడం తెలంగాణ ప్రజానీకం గమనిస్తున్నారనీ రాష్ట్రాన్ని పాలించిన గత పాలకులకు టి ఆర్ ఎస్ పాలనకు చాలావ్యత్యాసం ఉందనీ పరిపాలనలో ఏదో సాధించిన పేరు పొందాలని ఇష్టారాజ్యంగా పథకాల పేర్లు మార్చి అధికారుల , నిపుణుల, అనుభవజ్ఞులైన వారి సూచనలు , సలహాలు తీసుకోనందుననే అవి ఫెయిల్యూర్ అయి ప్రజా నిధులు దుర్వినియోగం అయి మిగులు రాష్ట్రాన్ని అప్పగిస్తే లక్షల కోట్ల అప్పుల ఊబిలో ఇరికించారని కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు విధానాలు సరైనవి కానందునే ప్రజలు గమనించి వారికి సరైన గుణపాఠం చెప్పారని టిడిపి సీనియర్ నాయకులు ఇంజమూరి వెంకటయ్య బిఆర్ ఎస్ పార్టీ నాయకత్వం మేడిగడ్డ - కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శించిన తీరుపై మండిపడ్డారు.

# విశ్వభారతిలో ఆహ్లాదంగా ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్

**జ్యోతి నగర్ మార్చి1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** స్థానిక విశ్వ భారతి హై స్కూల్లో శుక్రవారం విశ్వభారతి నవోదయ సెయింట్ జోసెఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో యూకేజీ విద్యార్థులకు కాన్వకేషన్ ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమానికి రామగుండం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ భీమ్ సింగ్ హాజరు అయి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రసంగించారు. నేటి పిల్లలు చాలా అడ్వాన్స్ గా ఉన్నారనీ వారి కంటే మనం ఇంకా బెటర్ గా ఆలోచన చేసి ఎడ్యుకేషన్, ప్రవర్తన విషయంలో శ్రద్ధ చేయాలని అన్నారు.ఆ తదుపరి యూకేజీ పిల్లలకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు ఈ కార్యక్రమంలో విశ్వ భారతి విద్యా సంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ అధ్యక్షత వహించగా హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, కరాటే గ్రాండ్ మాస్టర్ మొండయ్య, ప్లే స్కూల్ ఇంచార్జ్ విజయ, సునీత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తల్లిదండ్రులు హాజరై నారు.











# అధికారులకు తొత్తులుగా మారిన జాతీయ సంఘాల నాయకులు

**- 3సిమ్ ప్రారంభోత్సవానికి వచ్చిన సీఎండీని దొంగ దారిన తీసుకపోయినా యాజమాన్యం**

**- హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్**



**రామగిరి పెద్దపెల్లి జిల్లా మార్చ్ 01 అక్షరం న్యూస్:** ఐఎన్టియుసి ఏఐటియుసి కంపెనీ అధికారులకు తొత్తులుగా మారి కార్మికులకు అన్యాయం చేస్తున్న చేస్తున్నారని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ అన్నారు.. శుక్రవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని హెచ్ఎంఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురువారం ఆర్జీ 3 లో ని ఓసిపి 2 లో మూడవ సిమ్ ప్రారంభోత్సవానికి వచ్చిన సిఎండిని యాజమాన్యం దొంగ దారిన తీసుక పోవాల్సిన అవసరం ఏముంది ఇంతకుముందు ఉన్న సిఎండి అసలు రాకపోయినా అప్పుడున్న నాయకులు రానీయకపోయినా వచ్చిన అధికారిని ప్రధాన ద్వారం నుండి తీసుకుపోక దొంగ దారిన తీసుకుపోయి కార్మికులు,700 మంది కాంటాక్ట్ కార్మికులు సమస్యలు చెప్పుకుందామని ఎదురు చూస్తూ ఉంటే అధికారులు, ఏఐటీయూసీ, ఐ ఎన్ టి యు సి నాయకులు కావాల్సి కొని ఇలా చేశారు దీన్ని హెచ్ఎంఎస్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు..బీఆర్ఎస్ పార్టీకి సీఐటీయూ బి టీం లాంటిదని, ఏఐటీయూసీ కార్మికుల సమస్యలపై కాకుండా వారి స్వప్రయోజనాల కోసం తాపత్రయ పడుతుందన్నారు. డిప్యూటేషన్,మెడికల్ బోర్డు లాంటి కార్మికుల సమస్యలపై మాట్లాడడానికి ఏఐటీయూసీ ఎందుకు ముందుకు రావడం లేదని అన్నారు. సిఎండి బలరాం నాయక్ కి ఏ టైం లో నైనా కార్మికుల సమస్యలు పరిష్కరిస్తారని మంచి పేరు ఉంది అధికారుల కుట్రలో భాగంగా మంచి పేరును సర్వనాశనం చేసేలా తయారయ్యారు ఇప్పటికైనా మీరు గమనించి ఏ ప్రాంతానికి కానీ ఏ గని పైకి వచ్చిన అన్ని సంఘాల నాయకులకు, కార్మికులకు తెలియజేసి రావాలని వారు డిమాండ్ చేశారు.. అలాగే ఏఎల్పి లో చాలా సమస్యలు ఉన్నాయని దానిపై దృష్టి చారించాలని వారు కోరారు.. ఈ కార్యక్రమంలో ఏరియా అధ్యక్షులు జక్కుల నారాయణ, ఏఎల్పి వైస్ ప్రెసిడెంట్ దాముఖ ఉమామహేశ్వర్, బ్రాంచ్ సెక్రెటరీ బందారి క్రాంతి కిరణ్, ఫిట్ సెక్రెటరీ రంజిత్ కుమార్, సంతోష్, గోశిక శ్రీకాంత్, నవీన్ మారుతి, సతీష్, మధుకర్ మంగీలాల్ ఇతర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభిమానంతో శ్రీపాదరావు చిత్రీకరించిన కళాకారులు

**- పేంటింగ్ సహకారాన్ని అందించిన సందెలా కుమార్**

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చ్ 01 అక్షరం న్యూస్:** రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని ప్రధాన చౌరస్తాలో బొజ్జ శ్రీనివాస్ టైలర్ షాపు గోడపై అభిమానంతో మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు చిత్రాన్ని పెయింటింగ్ తో చిత్రీకరించిన కళాకారులు గిరి ఆర్ట్స్ మంచిర్యాల , మోహన్ ఆర్ట్స్ బేగంపేట..

ఈ సందర్భంగా గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ ....శ్రీపాదరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభాపతిగా వ్యవహరించి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు కార్యక్రమాలు చేపట్టారన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీపాదరావు జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడాన్ని స్వాగతిస్తూ వారిపై బేగంపేట గ్రామ ప్రజలకు ఉన్న అభిమానంతో ఈ చిత్రాన్ని పెయింటింగ్ వేయించడం జరిగిందన్నారు ఈ పెయింటింగ్ కు సహకారాన్ని అందించిన సందెల కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు..

ఈ కార్యక్రమంలో బేగంపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కల్వల శంకర్




, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఊదరి కుమార్ , వార్డు మెంబర్లు బాణాల సత్యనారాయణ, శ్రీదర్ల రమేష్ , మాదాసి శ్రీనివాస్ , ఇల్లందుల సంజీవ్ , సీనియర్ నాయకులు శ్రీరాముల కుమార్ , బుర్ర సతీష్ , బొజ్జ శ్రీనివాస్ , బోగోజు సుగుణాకర్ , గంధం రమేష్ , లింగాల రాయమల్లు , దుర్కి కొమురయ్య , సుంచు శంకర్ , శ్రీమంతుల లచ్చన్న , గోగుల శంకర్ , సుద్దాల కొమురయ్య , కన్నూరి కొమురయ్య , బరుపటి మల్లయ్య , రాజేశం , పాలపండ్ల రమేష్ , ముత్తే సుధాకర్ , మాదాసి రాయమల్లు , తీగల రాజమల్లు , బొంతల రవి బొంతల సదానందం, కెక్కర్ల శ్రీనివాస్ , కెక్కర్ల కుమార్ , రమణ , రత్నాకర్ , కట్టగోని సాగర్ , చిప్ప సంపత్ , మాతంగి కుమార్ , చొప్పరి సంజీవ్ , తిరుపతి , ఊదరి రవీందర్ , రమేష్ , జటవేన రంజిత్ , కోట గద్దల శివచందర్ , సందెల శ్రీనివాస్ , మాదాసి శ్రావణ్ , నాగవెల్లి శ్రావణ్ , నేదురి నరేష్ , సురేష్ , దశరథం , శ్యామ్ , శ్రీమంతుల ప్రశాంత్ , రేగళ్ల రాజేశం , బొజ్జ రామ్మూర్తి , నూతికాడి కొమురయ్య , రేగళ్ల లక్ష్మణ్ , మాదాసి సంజీవ్ , మూల సతీష్ , కొత్తూరి మోహన్ , సుద్దాల కిరణ్ , కన్నూరి అనిల్ , ఆరంద రాజు , వద్కపురం రాజు , తోటపల్లి సమ్మయ్య , తదితరులు పాల్గొన్నారు .

# మార్కెట్లో సకల సౌకర్యాలు ఏర్పాటు

**- పారదర్శకంగా లబ్ధిదారులు ఎంపిక...**

**- పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి.**

**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ మార్చి 01:** ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహిస్తామని పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పురపాలక సంఘ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కమిషనర్ నోముల రవీందర్ అధ్యక్షతన కూరగాయల వ్యాపారులతో శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్ ఆదేశానుసారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యాపారులు నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో మౌలిక వసతులు కల్పించాలని మిషన్ భగీరథ పైపులైన్ కనెక్షన్లు, వాటర్ ట్యాంక్ లను ఏర్పాటు చేసి వినియోగదారులకు, హమాలీలకు నీటి వసతి కల్పించాలని మరియు కోతుల బెడద నివారించేందుకు కాంప్లెక్స్ లో గ్రిల్స్ ను ఏర్పాటు చేయాలని, ప్రతీ ద్వారానికి జాలి రోలింగ్ షట్టర్ లను బిగించాలని మరియు కరెంట్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా చైర్మన్, కమిషనర్ ఫ్లోర్ లీడర్లు మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో వ్యాపారులు వినియోగదారుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాలు, కాంప్లెక్స్ లో గ్రిల్స్, గేట్ల ఏర్పాటుకు మరియు కరెంట్, నీటి వసతి



సౌకర్యాల కల్పనకు ఎమ్మెల్యే సహకారంతో చర్యలు తీసుకుంటామని వీలైనంత త్వరగా పనులను పూర్తి చేసి మార్కెట్ లో లబ్ధిదారులకు కేటాయిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డి ఈ ఉపేందర్ , కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వెన్నం లక్ష్మారెడ్డి, సిపిఎం ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్య , 33వ వార్డు కౌన్సిలర్ బోనగిరి గోపిరత్నం గంగాధర్, వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుందనపల్లిలో ఆర్. ఓ. వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**జ్యోతి నగర్ మార్చ్1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** అంతర్గాం మండలంలోని కుందనపల్లి గ్రామంలో ఎన్టిపిసి సిఎస్ఆర్ నిధులు 14 లక్షలతో నిర్మించిన మంచినీటి శుద్ధి ప్లాంటును రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ఎన్టిపిసి ఈడి కేదార్ రంజాన్ పండు శుక్రవారం ప్రారంభించారు. కుందన్ పల్లి తాగునీటి వసతి సౌకర్యార్థం గతంలో తాగునీటి కొరకై ఎన్నో అవస్థలు పడినటువంటి సందర్భంలో 3 వేల కుటుంబాలు మంచి నీరు తాగే విదంగా రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఎన్టిపిసి వారి సౌజన్యంతో సి.ఎస్.ఆర్. సి.డి నిధులతో 14 లక్షల రూపాయలతో ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు చేతుల మీదుగా త్రాగునీటి వసతిని ప్రారంభించి కుందనపల్లి గ్రామస్తులకు ఏ కష్టం వచ్చినా నష్టం వచ్చిన అన్నివేళలా అండగా ఉంటానని ఈ సందర్భంగా గ్రామస్తులకు తెలియజేయడం జరిగినది. మంచినీటి వసతి సదుపాయాన్ని ఏర్పాటు చేసిన రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ కి గ్రామస్తులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్.టి.పి.సి. యాజమాన్యం విజయ్ కుమార్ ప్రశాంత్ సామ్యూల్ యుగంధర్ రావు తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ ఉన్నత స్థాయి నాయకులతోపాటు, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఐదేళ్ళలో పక్కా రహదారుల నిర్మాణాలే లక్ష్యం





**- రూ.2.55కోట్ల నిధులతో లక్ష్మీదేవిపల్లి మండలంలో రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలు ప్రారభమయ్యాయి**
**- నియోజకవర్గ అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సాకారం అందిస్తోంది**
**- కారుకొండ రామవరం-మదర్ తండా బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు**

**భద్రాద్రి జిల్లా/ లక్ష్మీదేవిపల్లి/ మార్చ్.01/ అక్షరం న్యూస్ :** కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధిని ఉరకలు వేయిద్దామని, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని కారుకొండ రామవరం నుంచి మదర్ తండా వరకు రూ.79 లక్షల గిరిజ్ఞాభివృద్ధి శాఖ ఎస్టీఎస్డీఎఫ్ నిధులతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం అయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శంకుస్థాపన సభలో కూనంనేని మాట్లాడారు. ఎమ్మెల్యేగా గెలిచిన మూడు నెలల్లోనే అంతర్గత రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలపై దృష్టి సారించామని, వివిధ నిధులతో ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణపనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో ఏంజిఎన్ఆర్ ,ఈజిఎస్, గిరిజనాభివరిద్ది శాఖల రూ.2.55కోట్ల నిధులతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ఐదేళ్ళలో నియోజకవర్గంలో అంతర్గత రోడ్డులు, ప్రధాన రహదారులు, లింకు రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయించి రహదారుల సమస్యలేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు రూ. కోటి నిధులతో నీటి పథకాల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపామని, త్వరలో ఈ పథకాలను అనుమతి లభిస్తుందని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందని, తమ ప్రతిపాదలకు రాష్ట్ర ముఖ్యమంత్రి, సంబంధిత శాఖల మంత్రులు వేగవంతంగా స్పదిస్తూ ఆమోదం తెలుపుతున్నారని అన్నారు. కారుకొండ బిటి రోడ్డు నిర్మాణంలో అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, నాణ్యతతో పనులు పూర్తిచేసి త్వరితగతి పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే.సాబీర్ పాషా, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ రామకృష్ణ ప్రసాద్, సిడిపిఓ కనకదుర్గ, ఆర్ అండ్ బి డీఈ నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ డిఈ రామకృష్ణ, ఏఈలు శివలాల్, శ్రీకాంత్, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రాధిక, ఎంపీటీసీ స్వాతి, మాజీ సర్పంచ్ శారద, రైతు సహకార సమితి సంఘం వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, సిపిఐ మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు, నాయకులు సలిగంటి శ్రీనివాస్, ఏనుగులు అర్జున్ రావు, గుంటి జగన్మోహన్ రావు, కరీష రత్నకుమారి, మాజీ ఎంపీటీసీ కళ్యాణ్ సత్యనారాయణ, ఉపేందర్, బోళ్ల లక్ష్మ రెడ్డి, బై కాని కృష్ణ, సత్యనారాయణ, పూర్ణయ్య, నారసాని శ్రీనివాసరావు, నరసింహారావు, రామ్ సింగ్, గుత్తుల శీను, కసన, శాంతి, నాగమణి, బేబీ తదితరులు పాల్గొన్నారు.



# పాత కొత్తగూడెం భూ లబ్ధిదారులకు వెంటనే స్థలం అప్పగించాలి

**- ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు తాత్సరం చేస్తున్నారా ?**
**- లబ్ధిదారులకు స్థలంతో పాటు గృహలక్ష్మి కూడా ప్రభుత్వం వైపు నుంచి అందేలా చూస్తా**
**- పేద ప్రజల భూ పంపిణీ లో నిర్లక్ష్యం వహిస్తే సహించం టీపీసీసీ సభ్యులు: నాగ సీతారాములు**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చ్.01 అక్షరం న్యూస్:** గత ప్రభుత్వ హయాంలో ఎన్నికల స్టంట్ లో భాగంగా మాజీ ఎమ్మెల్యే సుమారు 22 ఎకరాల్లో మున్సిపల్ పరిధిలోని 36 వార్డుల నిరుపేదలైన 807 మందికి 75 గజాల చొప్పున హడావుడిగా పట్టాలిచ్చి స్థలాలు చూపించలేదని , దింతో లబ్ధిదారులు ఆందోళనలో చెందుతున్నారని టీపీసీసీ సభ్యులు నాగ సీతారాముల ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత కొత్తగూడెం లోని స్థలాన్ని పరిశీలించి ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఎలాంటి అన్యాయం జరగదని, తక్షణమే స్థలాలు కేటాయించేలా, అధికారులు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్, కొత్తగూడెం ఎమ్మార్వో లను డిమాండ్ చేశారు. గతంలో ప్రజా ప్రతినిధులు ఎన్నికల్లో గెలిచేందుకు హడావుడిగా లేఅవుట్ పూర్తి చేయకుండా పట్టాలిచ్చి స్థలాలు ఇవ్వకపోవడం విచారకరమని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వం అని ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే తమ లక్ష్యమని నిరుపేదలకు కూడు గూడు గుడ్డ కల్పించడమే కాంగ్రెస్ ప్రధాన కర్తవ్యమని ఆయన గుర్తు చేశారు. కేటాయించిన స్థలంలో ఇల్లు కట్టుకోకపొతే లబ్ధిదారులు నష్టపోతారని అప్పుడు ఆ తప్పును కాంగ్రెస్ ప్రభుత్వంపై నెట్టి తమ ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసేందుకు కొందరు కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అధికారులకు ఏదైనా ఇబ్బంది ఉంటే తెలపాలని వాటిని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకోని వెళ్తానన్నారు. లబ్ధిదారులైన 807 మందికి పొజిషన్ పట్టాలు ఇచ్చిన వారికి తక్షణమే స్థలం చూపించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన పనులు జరుగుతున్నాయని ప్రచారం జరుగుతుంది తప్ప ప్లాట్ ల నంబర్ లు వేయలేదని గతంలో పాతిన హద్దురాళ్లకు వైట్ పెయింట్ మాత్రమే వేశారన్నారు. లబ్ధిదారులకు స్థలమే కాక గృహలక్ష్మి కూడా ప్రభుత్వం వైపు నుంచి అందేలా చూస్తామని, ఆ ప్రాంతంలో అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు కూడా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# మోడల్ స్కూల్ సెంటర్‌కు ఉచితంగా బస్ ఏర్పాటు చేయాలి

**- పిడిఎస్యు ఆధ్వర్యంలో హాల్ టికెట్లతో నిరసన కార్యక్రమం.**
**- విద్యార్థుల సమయానుకూలంగా బస్సులు నడపాలి**
**- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.**



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ మార్చి 01:** ఇంటర్మీడియట్ విద్యార్థుల సమాయనుకులంగా బస్సులు నడపాలని అదేవిధంగా జిల్లా అనంతరం మోడల్ స్కూల్ లో రాస్తున్న ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా బస్సు ఏర్పాటు చేయాలని, పిడిఎస్యు ఆధ్వర్యంలో రోడ్లపై హాల్ టికెట్లతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లా లో ఎందరో విద్యార్థులు పరీక్షలు రాస్తున్న సందర్భముగా మానుకోట నుండి అనంతరం కి 2 కిలోల మీటర్లు ఉన్నందు వలన తిరిగి పిల్లలు ఎగ్జామ్ రాసి వచ్చేటప్పుడు విపరీతమైన ఎండలు కొడుతున్న సందర్భంగా విద్యార్థులు ఎండకు తట్టుకోలేక కొట్టుమిట్టాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం దూరంలో ఉన్న సెంటర్లకు ఉచిత బస్సు ను ఏర్పాటు చేయాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. అదేవిధంగా గిరిజన, ఆది వాసులు ఎక్కువ ఉండడం వలన గిరిజన విద్యార్థులు ఎక్కువగా జిల్లాలో ఉన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న సమయం కాబట్టి విద్యార్థులు బస్ ఏలాంటి తండాల దగ్గర ఆపిన బస్సులను ఆపాలని అన్నారు. దానితో పాటు జిల్లాలో బస్సులు వెల్లని గ్రామాలు చాలా ఉన్నాయి, అలాంటి గ్రామాల నుండి విద్యార్థులు ఎక్కువ సంఖ్యలోనే జిల్లాలోని కాలేజీలలో చదువుతున్నారు. కావున అలాంటి గ్రామాలకు కూడా బస్సులు నడపాలని కోరారు. అలాగే వివిధ పట్టణానికి దూరంగా ఉండడం ఎండలో నడవడం వలన విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని అన్నారు. సెంటర్ల నుండి ఉచిత బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు, జైపాల్, రాంబాబు, మహేందర్, భరత్, తదితర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంతు సేవాలాల్ జయంతి వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం/కొత్తగూడెం/మార్చి 01/అక్షరంన్యూస్ :** నియోజక వర్గ స్థాయి సంతు సేవాలాల్ జయంతి వేడుకలు శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మండలం బోరింగ్ తండా గ్రామం నందు ఘనంగా నిర్వహించారు . ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కొత్తగూడెం నియోజక వర్గ సభ్యులు కూనంనేని సాంబశివ రావు బంజారా సంప్రదాయ వస్త్ర ధారణలో పెద్ద యెత్తున తనకు ఆహ్వానం పలికిన సభికులను ఉద్దేశించి మాట్లాడుతూ జాతి ఉద్ధరణ కోసం కృషి చేసిన మహనీయులను గుర్తు చేసుకోవడం, ఈ కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించుకోవడం సంతోషదాయకము అని అన్నారు . అట్టి మహనీయుల అడుగు జాడలలో నడవడం , వారి ఆశయాలను సాధించడం వారికి మనమిచ్చే నిజమయిన నివాళి అన్నారు. ఈ సందర్భంగా స్థానికుల కోరిక మేరకు జిల్లా కేంద్రం లో బంజారా భవన్ నిర్మాణానికి 15 లక్షలు, గిరిజన భవన్ నిర్మాణానికి స్థలము 15 లక్షలు కేటాయిస్తున్నట్లు హాజరైన గిరిజనుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు . అదే విధంగా తన విజయంలో కీలక పాత్ర పోషించిన గిరిజనులను తాను ఎన్నటికీ మర్చిపోలేను అని తెలిపారు. ఈ కార్యక్రమం లో (5) మండలాల తహశీల్దార్లు , ఎంపిడిఓ లు , నియోజక వర్గ ప్రజాప్రతినిధులు , వివిధ ఉద్యోగ , ఉపాధ్యాయ గిరిజన సంఘాల నాయకులు , బంజారా సంఘాల పెద్దలు , ప్రతినిధులు, గ్రామస్థులు , పాల్గొన్నారు.



## మున్నూరు కాపు కుల సంఘ భవనానికి భూమి పూజ



**వరంగల్ జిల్లా/ఖానాపురం మండలం/ మార్చ 1 అక్షరం న్యూస్:** ఖానాపూర్ మండలకేంద్రంలో మున్నూరుకాపు కులసంఘ భవన భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నియోజకవర్గ అభివృద్ధి నిధులతో మున్నూరుకాపు సంఘ కులభవనాన్ని నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు యడ్ల భిక్షంరెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె.ముస్తఫా, మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వీరమనేని సాగర్ రావు, సీనియర్ నాయకులు శ్యామ రవి, కందుల సాంబయ్య, కులసంఘ అధ్యక్షుడు వీరమల్ల శ్రీనివాస్, కులబాధ్యులు కలకోట మురళి, వీరమల్ల కుమార్, బొమ్మెర భిక్షపతి, బొమ్మెర అశోక్, బైరి భిక్షపతి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం...




**సూర్యాపేట/ నేరేడుచర్ల/మార్చి 01(అక్షరం న్యూస్):** మహాజననేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం మార్చ్ ఒకటో తేదీ మాదిగ అమరవీరుల దినోత్సవ సందర్భంగా నేరేడుచర్ల పట్టణ మరియు మండ లంలో మెయిన్ రోడ్ మీద మండల పట్టణ ఎమ్మార్పీఎస్ పక్షాన మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో భాగంగా అమరులైన మాదిగ వీరులను షర్మింగ్ కోవలసిన బాధ్యత ప్రతి మాదిగ బిడ్డకు ఉందని తెలియజేసినారు వారి త్యాగాలు వృధా కాబోవని త్వరలోనే కృష్ణ మాదిగ నాయకత్వంలో ఏబిసిడి వర్గీకరణ సాధిస్తామని తెలియజేస్తూ అమరవీరుల చిత్రపటానికి పూలు జల్లి ఘనంగా నివాళు లర్పించారు. మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు యడవల్లి అరుణ్ మాదిగ టౌన్ అధ్యక్షుడు ఇంజమూరి పున్నయ్య మాదిగ మండల అధికార ప్రతినిధి మీసాల సురేష్ మాదిగ టౌన్ అధికార ప్రతినిధి ఉబ్బ పెల్లి సైదులు మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంద బిక్షం మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంద కాంతయ్య మాదిగ వెంకన్న లక్ష్మయ్య జాను వెంకటేష్ ఉదయ్ చందు బిక్షం నాగేష్ మాదిగ అమరవీరుల చిత్రపటానికి వీరందరూ నివాళులర్పించారు.

## తక్షణమే ఒక్క నిమిషం నిబంధన ఎత్తివేయాలి



**సూర్యాపేట/నేరేడుచర్ల/మార్చి01 (అక్షరంన్యూస్):** ప్రభుత్వం నిర్వహిస్తున్న బోర్డు ఎగ్జామ్స్ లో ఒక్క నిమిషం నిబంధన వల్ల ఎంతోమంది విద్యార్థులు తమ భవిష్యత్తుని కోల్పోయి కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులకు సమాధానం చెప్పలేక విద్యార్థులు ఆత్మహత్యలకు పాలుపడటం చాలా దారుణమని తక్షణమే ప్రభుత్వం ఒక నిమిషం నిబంధన ఎత్తివేయాలని, ప్రభుత్వాలు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటాలు ఆడొద్దు అని స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్నా గాని ఎన్నో మార్మూల పల్లెలకు గ్రామాలకు బస్సు రోడ్డు సౌకర్యాలు లేక ఎంతోమంది గ్రామీణ విద్యార్థులు అవస్థలు పడుతున్నారని ఒక్క నిమిషం నిబంధన విద్యార్థులకు కాకుండా ప్రభుత్వ అధికారులకు విధించాలని ప్రభుత్వ కార్యాలయాలకు ఒక్క నిమిషం లేటుగా వచ్చిన అధికారులపై మాత్రం చర్యలు తీసుకోరని కానీ విద్యార్థుల భవిష్యత్తు తో వారి ప్రాణాలతో చెలగాటాలు ఆడుతారని ప్రభుత్వం తక్షణమే ఒక్క నిమిషం నిబంధనం సడలింపులు చేసి విద్యార్థుల యొక్క ప్రాణాలను కాపాడాలని ఇంటర్ ప్రథమ ద్వితీయ పరీక్షలలో ఒక్క నిమిషం నిబంధన వల్ల పరీక్షలు రాయలేని విద్యార్థులకు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించాలని నిన్న ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి శివకుమార్ కుటుంబానికి 25 లక్షలు నష్టపరిహారం ప్రకటించాలని వారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆయన కోరారు.

## కుష్టు వ్యాధి నిర్ములనుకు వైద్య అధికారులు గ్రామాల్లో సర్వే నివహించాలి

**- జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంపై పారామెడికల్ అధికారులతో సమీక్ష లో డిఎం.హెచ్.ఓ డా.శిరీష**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /మార్చ్.01 /అక్షరం న్యూస్:** కుష్టు వ్యాధి నిర్ములనకు వైద్య అధికారులు గ్రామాల్లో సర్వే నివహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జేవీఎల్ శిరీష పిలుపునిచ్చారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం పై పారామెడికల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డిఎం.హెచ్. ఓ మాట్లాడుతూ జిల్లాలోని ఏదైనా గ్రామంలో14 సంవత్సరాల లోపు పిల్లలకు కుష్టు వ్యాధి సోకినట్లు గుర్తిస్తే ఆ గ్రామంలోని అందరిని పరీక్షలు జరిపి ఇన్ఫెక్షన్ వివరాలను గుర్తించాలని కోరారు. ఎవరికైనా కుష్టు వ్యాధి ద్వారా కల్గిన అంగవైకల్యం గుర్తించిన అనంతరం తగిన సూచనలు ఇచ్చి వారికీ తగిన ఆపరేషన్లు నిర్వహించాలని ఆదేశించారు. రాబోయే ఎల్.సి.డిసి కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. అనంతరం పారామెడికల్ అధికారుల డైరీ ను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. జేవీఎల్ శిరీష మరియు డా. భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ పారామెడికల్ అధికారులు టీ. మోహన్, జి. గన్య, పి. శ్రీనివాస్ రావు, సత్యనారాయణ, ముత్యాల రావు, కృష్ణమూర్తి, వేంకటేశ్వర రావు, ఫిజియో తెరపిస్టు భద్రు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**ఓదెల/ పెద్దపల్లి మార్చి 01(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామంలో ఎం జి ఎన్ఆర్ఇజిఎస్ స్కీం నిధులు దాదాపు 10 లక్షల అంతర్గత సిసి రోడ్స్ శంకుస్థాపన చేసిన మాజీ వైస్ ఎంపీపీ పిట్టల రవికుమార్ తాజా మాజీ సర్పంచ్ పిట్టల సరిత ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుప్పాల శంకర్ యాదగిరి స్వామి యాదగిరి రంజిత్ కందుల అశోక్ కందుల రమేష్ పెద్దిరెడ్డి రఘుపతి రెడ్డి అనిల్ రెడ్డి రాజ్ కుమార్ రెడ్డి యాదగిరి సమ్మయ్య దొడ్ల బాబురావు ప్రశాంత్ జక్కయ్య ముఖిస కృష్ణారెడ్డి బండి శ్రీధర్ శ్రీనివాస్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు





- నిషేధిత గంజాయిని రవాణా చేసే వారిపై, గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలి....
- కేసుల విచారణలో అధికారులు జాప్యం వహిస్తే సహించేది లేదు.....
- నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు
- జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ : రోహిత్ రాజు

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చ్. 01/ అక్షరం క్రైమ్ న్యూస్:** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నిషేధిత గంజాయి, పీడీఎస్ బియ్యం అక్రమరవాణా, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.

**సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి..**

సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు సైబర్ నేరగాళ్ళ ఖాతాలలో ఉన్న నగదును పుట్ ఆన్ హోల్డ్ లో ఉంచడమైనదని అన్నారు. అట్టి నగదును కోర్టు ద్వారా కొన్ని మార్గనిర్దేశాలతో భాదితులకు అందజేయడం జరిగితుందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్), వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గత నెలలో వర్టికల్స్ వారీగా విధుల నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఇ.విజయ్ బాబు, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్, ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ వెంకటేష్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని సిఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# నిఘా నీడలో ఫజుల్ నగర్ గ్రామం..






- నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం.
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చ్ - 01 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం ఫజుల్ నగర్ గ్రామంలో శుక్రవారం రోజున

ఏర్పాటు చేసిన 10సీసీ కెమెరాలను, పోలీస్ అధికారులు, సీసీ కెమెరాల దాతలు, ప్రజాప్రదినిధులతో కలసి ప్రారంభించిన జిల్లా ఎస్పీ.

సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా వచ్చిన జిల్లా ఎస్పీ కి ఘనస్వాగతం పలికిన గ్రామస్థులు, విద్యార్థులు.

గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన దాత గౌడుకు రాజ్ కుమార్ ని అభినందించిన జిల్లా ఎస్పీ.

అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.... సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని,గ్రామాల్లో సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని,ఒక సీసీ కెమెరా 100 పోలీస్ లతో సమానం అని, సీసీ కెమెరాల ద్వారా ఈ మధ్యకాలంలో చాలా కేసులు చేదించడం జరిగిందని తెలిపినారు. కేసుల ఛేదన సమయంలో సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉపయోగపడతాయని తెలిపారు గ్రామంలో రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణ గా నిలుస్తాయని తెలిపినారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాలు లేని గ్రామస్తులు సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి ముందుకు వచ్చి పోలీస్ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

ప్రతి ఒక్కరు ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుపడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ మధ్య కాలంలో జిల్లా పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడిన వారు జైలు శిక్ష లు అనుభవించడం జరిగిందన్నారు.ఇక్కడ చాలా మంది మహిళలు ఉన్నారు అని ప్రతి ఒక్కరు తమ తమ ఇంటిలో భర్త, పిల్లలకు వాహనాలు నడిపే సమయంలో తప్పకుండా హెల్మెట్ ధరించాలని,మద్యం తాగి వాహనాలు నడపకుండా చూసుకోవలసిన బాధ్యత తమదే అన్నారు.

జిల్లా పోలీస్ శాఖ మాధకద్రవ్యాల నిర్ములానే లక్ష్యంగా పని చేస్తుందని, మాధకద్రవ్యాల నిర్ములనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. డ్రగ్స్ తగున్న వారి వివరాలు అందిస్తే వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలో మాధకద్రవ్యాల కు అలవాటు పడిన వారిని సన్మార్గంలో నడిపించడానికి డి- ఆడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని మీ బంధువులు,మీ పిల్లలు మాధకద్రవ్యాలకు అలవాటు పడితే వారిని డి ఆడిక్షన్ సెంటర్ లో కౌన్సెలింగ్ చేపించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

మహిళలలు మొగవారితో పోటీ పడి చదివి ఉన్నత స్థానాల్లో స్థిరపడలని,మహిళలకు సమస్య వచ్చినప్పుడు పోలీస్ స్టేషన్ రావడం ఇబ్బందిగా ఉన్నప్పుడు జిలాల్లో ఉన్న సఖి సెంటర్, జిల్లా షీ టీమ్ ని సంప్రదిస్తే వారు కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తారని అన్నారు.మైనర్ బాలికపై ఎవరైనా అఘాయిత్యానికి పాల్పడితే వారిపై పొక్సో యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ మారుతి, ప్రజాప్రతినిధులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# చిట్టీ గ్రూప్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



- ఎచ్పీ పెట్రోల్ బంక్ సమీపాన చలివేంద్రం ఏర్పాటు

**చొప్పదండి /కరీంనగర్,మార్చి 01(అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలోని ప్రధాన రహదారి మార్గంలో చిట్టి గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ను మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది మిత్రులు కలిసి గత నాలుగు సంవత్సరాలుగా ఇలాంటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అలాగే ఈ రోజు దాత నిజానపురం చందు సహకారంతో 300 మందికి మజ్జిగ పంపిణీ చేసినారు . ఈ కార్యక్రమంలో చిట్టి గ్రూప్ సభ్యులు మహేశుని మల్లేశం, జిట్టా కుమార్, మహమ్మద్ చాంద్ పాషా, వొదెల రవికాంత్, అమరగొండ శ్రీనివాస్, పొన్నం శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, పట్టణ యువకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు తూము చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొత్వాల



**భద్రాద్రి జిల్లా/ లక్ష్మీదేవిపల్లి/ మార్చ్.01/ అక్షరం న్యూస్:** కొత్తగూడెం నియోజకవర్గ లక్ష్మీదేవిపల్లి మండలం లోతువాగు ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తూము చౌదరికి ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం లోతువాగులోని తూము స్వగృహంలో కొత్వాల తోపాటు జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, పాల్వంచ మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, గందు భరత్, తదితరులు బొకే, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉద్యోగుల కొరకు కోటార్స్ కౌన్సిలింగ్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 01 అక్షరం న్యూస్:** రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు ఆదేశాల మేరకు రామగుండం-3 %డ% అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కొరకు శుక్రవారము సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 207 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 127 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 37 మంది ఉద్యోగులు హాజరై , 33 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే అలాట్మెంట్ లెటర్స్ ఇస్తామని అర్జీ 3 ఎస్.ఓ.టు.జి,ఎం. సి. హెచ్. వెంకటరమణ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డివై.పి.ఎం.లు గుర్రం శ్రీహరి, వి.సునీల్ ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ ఎం.రామచంద్రరెడ్డి , ఐ.ఎన్.టి యు.సి. ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి తోపాటు క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్మన్ కంచర్ల పార్టీ వీడినంత మాత్రాన బిఆర్ఎస్ పార్టీకి వచ్చిన నష్టమేమీ లేదు

- రియల్ ఎస్టేట్ దందాల కోసమే కంచర్ల కాంగ్రెస్ పార్టీలో చేరారు....
- కష్టపడి గెలిపించాం పార్టీ మారి విలువ కోల్పోయారు బీఆర్ఎస్ నాయకులు



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చ్.01/ అక్షరం న్యూస్:** జడ్పీ చైర్మన్ కంచర్ల పార్టీ వీడినంతమాత్రాన బిఆర్ఎస్ పార్టీకి వచ్చిన నష్టమేమీ లేదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు సంకుబాపన అనుదీప్ ఆధ్వర్యంలో చుంచుపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చుంచుపల్లి ఎంపిపి బాదావత్ శాంతి, ఎంపీటీసీ కూసాన వీరభద్రం, కో ఆప్షన్ మెంబర్ ఆరిఫ్ ఖాన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ బాధావ శాంతి మాట్లాడుతూ పక్క మండలమైన లక్ష్మీదేవిపల్లి కి చెందిన కంచర్ల చంద్రశేఖర్ రావు కు బిఆర్ఎస్ పార్టీ జడ్పిటిసి బీఫామ్ ఇచ్చి గెలిపించమని మాకు ఆదేశిస్తే స్థానికంగా ఉన్న ప్రజల్లో ఎంతో వ్యతిరేకత ఉన్నప్పటికీ పార్టీ పిలుపునిచ్చిందనే కారణంతో తీవ్రంగా శ్రమించి కంచర్ల చంద్రశేఖర రావుని జడ్పిటిసి గా గెలిపించామన్నారు. అంతేకాక బిఆర్ఎస్ పార్టీ అతనికి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పదవిని కూడా ఇచ్చి ప్రోత్సాహించిందన్నారు. అనంతరం జెడ్పి చైర్మన్ పదవి ఖాళీ అవడంతో అది కూడ ఆయనకే కట్టబెట్టి పార్టీ వెన్నుతట్టిందని, కానీ నేడు ఆయన సొంత వ్యాపారమైన రియల్ ఎస్టేట్ ప్రయోజనాల కోసం పార్టీని విడి ఆయన్ని గెలిపించిన కార్యకర్తలను మోసం చేశారన్నారు. కేవలం అతని రియల్ ఎస్టేట్ దందాల కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, గతంలో ఇదే బిఆర్ఎస్ జిల్లా ఆఫీస్ వేదికగా కాంగ్రెస్ పార్టీని అందులో ఉన్న నాయకులు ఎన్నో సార్లు విమర్శించిన కంచర్ల చంద్రశేఖర రావు, నేడు ఏ మొహం పెట్టుకుని ఆ పార్టీలోకి వెళ్లారో చెప్పాలని ప్రశ్నించారు. ఇన్నాళ్లు బిఆర్ఎస్ పార్టీలో అధికారాన్ని, పదవులను అనుభవించిన కంచర్ల చంద్రశేఖర రావు పార్టీ మారినంత మాత్రాన బిఆర్ఎస్ పార్టీకి గాని అందులో ఉన్న కార్యకర్తలకి ఎలాంటి నష్టం లేదని, బిఆర్ఎస్ పార్టీ చుంచుపల్లి మండలంలో ఎంత బలంగా ఉందో నేటి సమావేశానికి వచ్చిన నాయకులు, కార్యకర్తలను చూస్తుంటే అర్థమవుతుందన్నారు. రానున్న రోజుల్లో పార్టీని సంస్థాగతంగా మండలంలో ఇంకా బలోపేతం చేస్తామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేష్, బొమ్మిడి శ్రీకాంత్, బొమ్మిడి రమాకాంత్, హమీద్, రాజేంద్రప్రసాద్, మాజీ సర్పంచ్ గుమ్మడి సాగర్, మూడు జయరాం, మాజీ ఉప సర్పంచ్ తులసీరామ్, సీనియర్ నాయకులు ముత్యం, శ్రీరామ్, సౌల శ్రీనివాస్, యూసుఫ్, కన్ని, బాచి, ముత్యాల రాజేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో లా పుస్తకాలు వితరణ..




**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం మార్చ్.01 అక్షరం లీగల్ న్యూస్ :** కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ కు నూతన క్రిమినల్ చట్టాల పుస్తకాలను ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ( ఐ.ఏ.యల్) ఆధ్వర్యంలో వితరణ గా అందించడం జరిగింది. జూలై ఒకటవ తేదీ నుండి దేశంలో అమలులోనికి రానున్న నూతన క్రిమినల్ చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరీక సురక్ష సంహిత, భారతీయ సాక్ష సంహిత పుస్తకాలను ఐఏయల్ రాష్ట్ర నాయకులు సినియర్ న్యాయవాది వై.ఉదయ్ భాస్కర్ మరియు ఐఏయల్ జిల్లా కమిటీ భాధ్యులు పుస్తకాలను లైబ్రరీ కార్యదర్శి వైవై.నాయుడు కు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఐఏయల్ జిల్లా ఉపాధ్యక్షులు జీవి.హరి ప్రసాద్, తోట మల్లేశ్వర్ రావు, జిల్లా కార్యదర్శులు ఉప్పుశేట్టి సునీల్, దోడ్డ సామాంత్, జిల్లా మహిళా కార్యదర్శి యసా మౌనిక, తదితరులు పాల్గొన్నారు.